Visakha Samacharam
MINI FUNCTION HALL
100 Seating
Call : 93939 49345

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal Registration No. VSP / 96/ 2024 - 26.
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

హారిక, హాసిని
కేటరింగ్ & కుకింగ్
బ్రాహ్మణ భోజనాలు
అతి తక్కువ ధరలకే లభించును
All Function Catering (Veg) Order Taken
ప్రొప్రైయిటర్ : సంతోష్ కుమార్
Ph : 8985488221
9014911305
పెదగదిలి, సింహగిరి కోలని, విశాఖపట్నం

RNI No.52722/90 సంపుటి : 34 సంచిక : 221 విశాఖపట్నం, 15 జూన్ 2024 శనివారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

## జులై నెలలో పూర్తిస్థాయి బడ్జెట్ : నిర్మలా సీతారామన్



హ్యాట్రిక్ విజయం సాధించి వరుసగా మూడోసారి కొలువుదీరిన మోదీ సర్కార్, ఈ ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్‌పై కసరత్తు ప్రారంభించింది. ప్రభుత్వ వర్గాల సమాచారం ప్రకారం జులై 22న ఈ బడ్జెట్ ప్రవేశపెట్టే అవకాశం ఉంది. త్వరలో ప్రారంభమయ్యే పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో కాకుండా.. పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో బడ్జెట్ ప్రవేశపెట్టే ప్రయత్నాలు సాగుతున్నాయి. ఈ కసరత్తులో భాగంగా నార్త్‌బ్లాక్‌లోని ఆర్థిక శాఖ కార్యాలయంలో సందర్శకుల ప్రవేశంపై ఆంక్షలు ప్రారంభమయ్యాయి. సాధారణంగా ప్రతి ఏటా బడ్జెట్‌ను ఫిబ్రవరి 1న ప్రవేశపెడుతారు. ఈ ఏడాది లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ఫిబ్రవరి 1న ప్రవేశపెట్టిన 'ఓటాన్ అకౌంట్' బడ్జెట్ మాత్రమే ప్రవేశపెట్టాల్సి వచ్చింది. ఇది ఎన్నికలు ముగిసి, కొత్త ప్రభుత్వం పూర్తిస్థాయి బడ్జెట్ ప్రవేశపెట్టే వరకు మాత్రమే అమల్లో ఉంటుంది. ఎన్నికల తర్వాత వచ్చే ప్రభుత్వానికే పూర్తిస్థాయి బడ్జెట్ ప్రవేశపెట్టే అధికారం ఉంటుంది. ఈ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ సారథ్యంలోని నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ గెలుపొంది సంకీర్ణ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. అయితే 2014, 2019 మాదిరిగా బీజేపీకి సొంతంగానే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే మెజారిటీ రాలేదు. గత రెండు పర్యాయాలు తాము కోరుకున్న రీతిలో బడ్జెట్ ప్రవేశపెడుతూ వచ్చిన మోదీ సర్కారు, త్వరలో ప్రవేశపెట్టనున్న పూర్తిస్థాయి బడ్జెట్‌పై గుత్తాధిపత్యం కొనసాగిస్తుందా లేక మిత్రపక్షాల డి మాండ్లకు చోటిస్తుందా అన్నది చర్చనీయాంశంగా మారింది.

**నిర్మలమ్మ పద్దులు..**

కొత్త ప్రభుత్వంలోనూ కీలకమైన ఆర్థిక శాఖ మంత్రిగా నిర్మల సీతారామన్‌ను కొనసాగిస్తూ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నిర్ణయం తీసుకున్నారు. ఆర్థిక శాఖ మంత్రిగా ఆమె ఇప్పటికే 6 పర్యాయాలు బడ్జెట్ ప్రవేశపెట్టారు. ఈసారి ప్రవేశపెట్టే బడ్జెట్ 7వది. బడ్జెట్ రూపకల్పన సందర్భంగా వివిధ వర్గాలతో సమావేశాలు నిర్వహించడం, వారి ఆకాంక్షలను తెలుసుకుని తదనుగుణంగా బడ్జెట్ తయారుచేయడం ఆనవాయితీ. ఆ ప్రకారం రైతు సంఘాల నుంచి వ్యాపారవర్గాల వరకు అందరినీ కలుస్తుంటారు. ప్రస్తుతం ఆ ప్రక్రియ మళ్లీ మొదలైంది. అయితే బడ్జెట్‌పై కోటి ఆశలతో ఎదురుచూసేది మాత్రం వేతన జీవులే. రెక్కలు ముక్కలు చేసుకుని కష్టపడి సంపాదించిన సొమ్ములో ఆదాయపు పన్ను రూపేణా కేంద్ర ప్రభుత్వం ముక్కుపిండి వసూలు చేయడంతో పాటు పరోక్షంగా అనేక రూపాల్లో పన్నుల దాడికి గురవుతుంటారు. వందలు, వేల కోట్లు ఆర్జించే వ్యాపార, పారిశ్రామిక వర్గాల్లో చాలా వరకు తప్పుడు లెక్కలు చూపించి పన్ను ఎగవేస్తుంటారు. ఈ పరిస్థితుల్లో సామాన్య వేతన జీవులు ప్రభుత్వం తమపై మోపుతున్న పన్ను భారాన్ని తగ్గిస్తుందా అని ఆశగా ఎదురుచూస్తుంటారు. ఇప్పటికే 6 సార్లు బడ్జెట్ ప్రవేశపెట్టిన నిర్మల సీతారామన్‌పై వేతన జీవులకు సదభిప్రాయం లేదు. ఈసారైనా తమపై కరుణచూపి పన్ను శ్లాబుల్లో మార్పుల రూపంలోనో.. లేక పన్ను మినహాయింపుల రూపంలోనో ఊరట కల్గిస్తారా అని ఆశగా ఎదురుచూస్తున్నారు. ఇదే మాదిరిగా వ్యవసాయ, వ్యాపార, తయారీ రంగాలవారు కూడా ఈ బడ్జెట్ ద్వారా తమకు లభించే ప్రోత్సాహకాలు, పన్ను రాయితీల గురించి ఎదురు చూస్తుంటారు. దేశాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లాలంటే ప్రభుత్వం వద్ద దండిగా నిధులుండాలి. ప్రభుత్వ గడించే ఆదాయంలో పన్నులు, సుంకాల రూపంలోనే ఎక్కువగా ఉంటుంది. పన్ను రేట్లు తగ్గిస్తే ఆదాయం తగ్గుతుంది.

(మిగతా 2లో)

## ఇటలీలో రిషి సునాక్, మేక్రాన్, జెలెన్ స్కీలతో ప్రధాని నరేంద్ర మోదీ భేటీ





ఇటలీలో జీ7 సదస్సు సందర్భంగా భారత ప్రధాని నరేంద్ర మోదీ ప్రపంచ నేతలతో వరుసగా సమావేశమయ్యారు. బ్రిటన్ ప్రధాని రిషి సునాక్, ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మేక్రాన్, ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలోదిమిర్ జెలెన్ స్కీలతో విడివిడిగా భేటీ అయ్యారు. ఈ సమావేశాలకు సంబంధించిన వివరాలను మోదీ సోషల్ మీడియాలో పంచుకున్నారు.

"మా స్నేహితుడు మేక్రాన్ తో సమావేశం అద్భుతంగా జరిగింది. ఈ ఏడాదిలో ఇది మాకు నాలుగో భేటీ. భారత్-ఫ్రాన్స్ సంబంధాల బలోపేతానికి మేం ఇచ్చే ప్రాధాన్యతకు ఇది నిదర్శనం. రక్షణ రంగం, భద్రత, టెక్నాలజీ, ఏఐ (కృత్రిమ మేధ), సముద్ర ఆధారిత ఆర్థిక వ్యవస్థ, తదితర రంగాలపై ఇరువురం చర్చించుకున్నాం. వచ్చే నెలలో పారిస్ ఒలింపిక్స్ ప్రారంభం కానున్న నేపథ్యంలో మేక్రాన్ కు శుభాకాంక్షలు తెలియజేశాను" అని వివరించారు.

ఇక, బ్రిటన్ ప్రధాని రిషి సునాక్


(మిగతా 2లో)

## తెలుగుదేశం రాష్ట్ర అధ్యక్షుడుగా పల్లా శ్రీనివాస్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆంధ్రప్రదేశ్లో కొత్త ప్రభుత్వం కొలువుదీరిన వేళ రాష్ట్ర రాజకీయాల్లో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది.

తెలుగు దేశం పార్టీ ఆంధ్రప్రదేశ్ నూతన అధ్యక్షుడిగా పల్లా శ్రీనివాస రావు నియమితులయ్యారు. ఇప్పటి వరకు ఏపీ టీడీపీ అధ్యక్షుడిగా అచ్చెన్నాయుడు కొనసాగగా.. చంద్రబాబు కేబినెట్లో ఆయనకు మంత్రిగా చోటు దక్కడంతో అచ్చెన్నాయుడు అధ్యక్ష పదవికి రాజీనామా చేశారు. దీంతో ఇటీవల జరిగిన ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో గాజువాక నియోజకవర్గం నుండి రాష్ట్రంలోనే అత్యధిక మెజార్టీతో విజయం సాధించిన పల్లా శ్రీనివాసరావుకు చంద్రబాబు ఏపీ టీడీపీ పగ్గాలను అప్పగించారు.




## స్టీల్ ప్లాంట్ కోసం నాడు రక్త తర్పణం-నేడు రక్తదానం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖ స్టీల్ ప్లాంట్ కై నాడు రక్త తర్పణం-నేడు రక్తదానం చేస్తున్న ప్రతి ఒక్కరూ ధన్యజీవులే అని ఆంధ్ర యూనివర్సిటీ మాజీ ప్రిన్సిపాల్, ఎన్నారై హాస్పిటల్ మెడికల్ డీన్ డాక్టర్ సుధాకర్ అన్నారు. నేడు స్టీల్ సిఐటియు ఆధ్వర్యంలో ఉక్కునగరం డాక్టర్ అంబేద్కర్ కళాక్షేత్రం ( సి డబ్ల్యూ సి-1) లో "స్టీల్ ప్లాంట్ రక్షణకై-రక్తదానం చేద్దాం"అనే మహోన్నత ఆశయంతో 7సారి రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. దీనిలో ఇండియన్ రెడ్ క్రాస్, లైన్స్ క్లబ్, లైఫ్ షేర్ బ్లడ్ బ్యాంక్ వారు రక్తదాతల నుంచి రక్తాన్ని సేకరించారు.

దీనికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ సుధాకర్ మాట్లాడుతూ విశాఖ స్టీల్ ప్లాంట్ ఆంధ్ర రాష్ట్రంలో అవతరించడానికి ఆనాడు 32 మంది ప్రాణత్యాగం చేశారని దానిలో మా కుటుంబ సభ్యులకు కూడా భాగస్వామ్యం అయ్యారని ఆయన గుర్తు చేశారు. దీని రక్షణకై నేడు స్టీల్ సిఐటియు ఆధ్వర్యంలో రక్తదానం చేసి ప్రజలకు రక్తాన్ని ఇవ్వడానికి కూడా స్టీల్ కార్మికులు సిద్ధంగా ఉన్నారని గడచిన ఏడు సంవత్సరాలుగా దీనిని నిర్వహిస్తున్నారని ఆయన వివరించారు. ఇకనైనా ప్రభుత్వాలు దీనిని కాపాడడం కోసం తగు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

విశాఖ స్టీల్ జనరల్ హాస్పిటల్ విభాగాధిపతి డాక్టర్ నవీన్ కుమార్ మాట్లాడుతూ ప్రజలలో రక్తదానంపై అవగాహన కల్పిస్తున్న స్టీల్ సిఐటియు కార్యకర్తలు ఈ సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారని ఆయన అన్నారు. నేడు ప్రపంచానికి కోట్లలో రక్తం అవసరమైతే మన వద్ద లక్షలలోనే అందుబాటులో ఉందని ఆయన వివరించారు. ఒక వ్యక్తి రక్తదానం ద్వారా 10 మంది రోగులకు అవసరమైన చికిత్స చేయడం జరుగుతోందని ఆయన అన్నారు. కనుక ఇటువంటి రక్తదాన శిబిరాలను నిర్వహిస్తూ నేటి యువతరంలో మరింత అవగాహన కల్పించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన అభ్యర్థించారు.

దీనిని సందర్శించిన ప్రముఖులు స్టీల్ ప్లాంట్ సి ఎం డి శ్రీ అతుల్ భట్, డైరెక్టర్స్, సి ఐ ఎస్ ఎఫ్ కమాండెంట్ ఆసిఫ్ అహ్మద్, స్టీల్ ప్లాంట్ ఉన్నత అధికారులు మరియు 78వ కార్పొరేటర్ డాక్టర్ బి గంగారావు, స్టీల్ ప్లాంట్ అఖిలపక్ష కార్మిక సంఘాల ప్రతినిధులు, స్టీల్ సిఐటియు గౌరవాధ్యక్షులు జె అయోధ్యరామ్, అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వైటి దాస్, యు రామస్వామి, స్టీల్ సిఐటియు నాయకులు, పి శ్రీనివాసరాజు, బి అప్పారావు, కె గంగాధర్, టివికె రాజు, కె.వి సత్యనారాయణ, పుల్లారావు, నీలకంఠం, మరిడయ్య, బి ఎన్ మధుసూదన్, మహేష్, శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్, స్టీల్ ప్లాంట్ ఒప్పంద కార్మిక సంఘం ప్రతినిధులు ఓ వి రావు, జి శ్రీనివాస్, వివి రమణ తదితరులతో పాటు వివిధ విభాగాల అధ్యక్ష కార్యదర్శులు మరియు అధిక సంఖ్యలో రక్తదాతలు మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఏయూ వ్యవహారాలపై త్వరలోనే చర్యలు : ఆరేటి

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఏయువిసి ప్రసాద్ రెడ్డి అక్రమాలపై కొత్తగా ఏర్పాటు కాబడిన కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఆరేటి మహేష్ తెలియజేశారు. ఏయూలో అరాచక పాలనను అంతమొందిస్తాం. ప్రజాస్వామ్య వాతావరణాన్ని నెలకొల్పే ఏర్పాటు కొనసాగుతుంది. ఏయూలో పదవీ విరమణ చేసిన ఆచార్యులు రెగ్యులర్ ఆచార్యుల అవకాశాలను కొల్లగొట్టి అనుభవిస్తున్న ప్రిన్సిపాల్స్ నుండి గౌరవంగా తప్పుకోవాలి. 48 గంటల్లో పదవీ విరమణ చేసిన ఆచార్యులు ఏపీ యూనివర్సిటీస్ యాక్ట్ 1991 ప్రకారం అకడమిక్ పోస్టుల్లో నుండి తప్పుకోవాలి. ఏయూ విసీ ప్రసాద్ రెడ్డి 200 మంది ఎస్సి ,ఎస్.టి బి.సి గెస్ట్ ఫ్యాకల్టీలను తొలగించాడు. ఎయిడెడ్ ఫ్యాకల్టీ యూనివర్సిటీలో ఆచార్యులుగా కొనసాగటం రాజ్యాంగ విరుద్ధం. చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది.

యుజిసి రూసా నిధులు 200 కోట్ల రూపాయలను కాజేచేశాడు. అధికార దుర్వినియోగంతో ఏయూ రిజిస్ట్రార్ గా అక్రమంగా కొనసాగుతున్న జేమ్స్ స్టీఫెన్ పై చర్యలు తీసుకోవాలి. ఏయూ వీసీ ప్రసాద్ రెడ్డి పై కూటమి ప్రభుత్వం న్యాయ విచారణ

(మిగతా 2లో)

## మంత్రులకు శాఖల కేటాయింపు

### డిప్యూటి సిఎం గా పవన్ కళ్యాణ్




ఏపీలో ఎన్డీఏ ప్రభుత్వం కొలువుతీరిన సంగతి తెలిసిందే. ఇప్పటికే ముఖ్యమంత్రి, మంత్రుల ప్రమాణస్వీకారం కూడా కంప్లీట్ అయింది. తాజాగా కొత్త మంత్రులకు శాఖలు కేటాయించారు. 24మందికి శాఖలు కేటాయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. సీనియర్లకు కీలక శాఖల బాధ్యతల్ని అప్పగించారు. మంత్రులకు కేటాయించిన శాఖల వివరాలు దిగువన చూడండి

చంద్రబాబు నాయుడు (ముఖ్యమంత్రి) - సాధారణ పరిపాలన శాఖ, శాంతి భద్రతలు, జీఏడీ, పబ్లిక్ ఎంటర్ ప్రైజెస్ (మంత్రులకు కేటాయించని ఇతర శాఖలు)

కొణిదెల పవన్ కళ్యాణ్ (ఉప ముఖ్యమంత్రి)- పంచాయ తీరాజ్, గ్రామీణా భివృద్ధి శాఖ, రూరల్ వాటర్ సప్లై, పర్యావరణం, అటవీ, సైన్స్ అండ్ టెక్నాలజీ

నారా లోకేష్ - మానవ వనరులు, ఐటీ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్, ఆర్‌టీజీ

కింజరాపు అచ్చెన్నాయుడు - వ్యవసాయం, సహకారశాఖ, మార్కెటింగ్, పశు సంవర్థకశాఖ, డెయిరీ డెవలప్‌మెంట్, మత్స్యశాఖ

కొల్లు రవీంద్ర - గనులు అండ్ జియాలజీ, ఎక్సైజ్

(మిగతా 2లో)

ప్రతిభ
రి.నెం. 2654/2000
క్రీడా & సాంస్కృతిక సంస్థ వారి ఆధ్వర్యంలో
ప్రతిభావంతులకు పట్టాభిషేకం - 2024
24 వ వార్షికోత్సవ కళా సంబరాలు
24 YEARS ANNIVERSARY
శ్రీ॥ శే॥ బుడబండల రమణమూర్తి గారు (డప్పు రమణ ) స్మారక కళాప్రాంగణం
గత 24 సంవత్సరములుగా వివిధ సాంస్కృతిక, సేవా కార్యక్రమాలు చేసిన సందర్భముగా అనేక రంగాలలో నిష్ణాతులైన గురువులకు డా॥ సర్వేపల్లి రాధక్రిష్ణ గురు శ్రేష్ట అవార్డు, డా॥ బి ఆర్ అంబేద్కర్ జాతీయ సేవారత్న, పేదల పాలిట పెన్నిది మధర్ థెరిస్సా సేవారత్న' డా॥ ఏ పి జె అబ్దుల్ కలాం సేవారత్న అవార్డులు ప్రతిభరత్న ప్రతిభ బాలరత్న' ప్రతిభ విద్యారత్న' ప్రతిభ సేవరత్న' ప్రతిభ నటరత్న' (నాటక రంగం) ప్రతిభ నృత్యరత్న' (నృత్యరంగం ) ప్రతిభ ఆధ్యాత్మిక సేవారత్న తెలుగు రాష్ట్రాలకు చెందిన విభిన్న కళారూపాలతో నిష్టాతులైన వారికి వివిధ అవార్డులు ప్రధానం
తేది: 11-08-2024 ఆదివారం, వేదిక: విశాఖ పౌరగ్రంధాలయం ద్వారకానగర్, విశాఖపట్నం.
సమయం : ఉదయం 9:45 ని॥ ల నుండి ప్రారంభం
ఈ కార్యక్రమములో నగర ప్రముఖులు, సినీ ప్రముఖులు పాల్గొంటున్నారు. ఉభయ తెలుగు రాష్ట్రాలకు చెందిన వివిధ రంగాలలో నిష్ణాతులైన ప్రతిభావంతులయినవారు మీ రంగాలలో సాధించిన విజయాలు. పేపరు కటింగ్స్ (జెరాక్స్) 2. పాస్ పోర్టు సైజు ఫోటోలతో కూడిన మీ బయోడేటాలను ఈ క్రింది చిరునామాకు జూలై 28 తేది లోపల పోస్టు ద్వారా కోరియర్ ద్వారా గాని మాకు పంపించగలరని మా మనవి డోర్ నెం : 02 -124/6 రెవెన్యూ కోలనీ, మిథిలపురి వుడా కోలనీ,మధురవాడ, విశాఖ - 8106778611
సకల కళారత్నాలు కళా విందుజేస్తున్న వేళ 64 కళారత్నలను సత్కరిస్తున్న వేళ
ప్రోగ్రామ్ కన్వీనర్
వర్రే నాంచారయ్య గారు
వ్యవస్థాపక కార్యదర్శి
ప్రతిభ అడవిరాజు
8106778611
CMR SHOPPING MALL
The joy of life
ఆంధ్రప్రదేశ్ | తెలంగాణ

## (మొదటి పేజీ తరువాయిలు)

### జులై నెలలో పూర్తిస్థాయి బడ్జెట్ : నిర్మలా సీతారామన్

ఆదాయం తగ్గితే అభివృద్ధి తగ్గుతుంది. కాబట్టి ఇదొక అంతులేని కథలా కొనసాగుతుంది.

**ప్రత్యేక సమావేశాల్లోనే రాష్ట్రపతి ప్రసంగం..**

కొత్త ప్రభుత్వం ఏర్పాటయ్యాక కొత్తగా ఎన్నికైన లోక్‌సభ సభ్యుల ప్రమాణ స్వీకారం, స్పీకర్ ఎన్నిక కోసం పార్లమెంట్ ప్రత్యేకంగా సమావేశమవుతుంది. ఈ ప్రత్యేక సమావేశాలు జూన్ 24న ప్రారంభమై జులై 3న ముగుస్తున్నాయి. తొలి రెండు రోజులు (జూన్ 24, 25) కొత్త ఎంపీల ప్రమాణ స్వీకారంతోనే సరిపోతుంది. మొత్తం 543 మంది సభ్యులతో ప్రొటెం స్పీకర్ ప్రమాణ స్వీకారం చేయిస్తారు. సభలో సీనియర్ సభ్యుడిని రాష్ట్రపతి ప్రొటెం స్పీకర్‌గా నియమిస్తారు. 18వ లోక్‌సభకు ఎన్నికైన సభ్యుల్లో మధ్యప్రదేశ్‌లోని తికంగఢ్ స్థానం నుంచి బీజేపీ తరఫున గెలుపొందిన వీరేంద్ర కుమార్, కేరళకు చెందిన కాంగ్రెస్ ఎంపీ కొడిక్కున్నిల్ సునీల్ సీనియర్ సభ్యులుగా ఉన్నారు. ఇద్దరూ 8 పర్యాయాలు లోక్‌సభకు గెలుపొందారు. అయితే వీరిలో వీరేంద్ర కుమార్‌ను కేంద్ర మంత్రివర్గంలోకి తీసుకున్నందున కాంగ్రెస్ సభ్యుణ్ణి ప్రొటెం స్పీకర్‌గా తీసుకుంటారా అన్నది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. జూన్ 26న లోక్‌సభ స్పీకర్ ఎన్నికల జరగనుంది. ఈ పదవి కోసం రేసులో పలువురి పేర్లు వినిపిస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్ బీజేపీ అధ్యక్షురాలు, రాజమండ్రి ఎంపీగా ఉన్న దగ్గుబాటి పురందేశ్వరి పేరు రేసులో వినిపిస్తోంది. కేంద్ర మంత్రివర్గంలో ఆమెకు చోటు కల్పించలేదు కాబట్టి 'నారీశక్తి' నినాదంలో భాగంగా ఆమెకు స్పీకర్ పదవి కట్టబెట్టే అవకాశం ఉందన్న విశ్లేషణలు కూడా వినిపిస్తున్నాయి. అయితే అనూహ్య నిర్ణయాలు తీసుకునే మోదీ-షా ద్వయం ఈసారి స్పీకర్‌గా ఎవరికి అవకాశం కల్పిస్తారన్నది ఆసక్తికరంగా మారింది.

మరోవైపు లోక్‌సభతో పాటు రాజ్యసభ 264వ సెషన్ జూన్ 27 నుంచి ప్రారంభమవుతుంది. అంటే లోక్‌సభ తొలి రెండు రోజులు సభ్యుల ప్రమాణ స్వీకారం, మూడో రోజు స్పీకర్ ఎన్నిక పూర్తిచేసిన తర్వాత రాజ్యసభ మొదలవుతుంది. అదే రోజు ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ప్రసంగం ఉంటుందని పార్లమెంట్ వర్గాలు వెల్లడించాయి. ప్రతియేటా బడ్జెట్ సమావేశాల్లో ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ప్రసంగం ఉంటుంది. ఈ ఏడాది ప్రారంభంలో జరిగిన బడ్జెట్ సమావేశాల్లో రాష్ట్రపతి ప్రసంగించారు. ఇప్పుడు కొత్త ప్రభుత్వం ఏర్పడ్డ నేపథ్యంలో పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లోనే రాష్ట్రపతి ప్రసంగం ఉండేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ ప్రసంగం ద్వారా కేంద్ర ప్రభుత్వం ఏం చేయదల్చుకుందో చెప్పే ప్రయత్నం చేస్తుంది.

### ఇటలీలో రిషి సునాక్, మేక్రాన్, జెలెన్ స్కీలతో ప్రధాని నరేంద్ర మోదీ భేటీ

తో సమావేశం ఆహ్లాదకరంగా సాగిందని మోదీ వెల్లడించారు. "ఎన్డీయే ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన నేపథ్యంలో, బ్రిటన్ తో సంబంధాలు, వ్యూహాత్మక భాగస్వామ్యం బలోపేతానికి మా చిత్తశుద్ధిని సునాక్ ఎదుట పునరుద్ఘాటించాను. సెమీకండక్టర్లు, టెక్నాలజీ, వాణిజ్యం తదితర రంగాల్లో పటిష్ఠ సంబంధాలకు గొప్ప అవకాశాలు ఉన్నాయి. రక్షణ సంబంధాలను కూడా మరింత దృఢతరం చేసుకునేందుకు నేను, రిషి సునాక్ చర్చించుకున్నాం" అని మోదీ వెల్లడించారు.

ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీ తో మోదీ సమావేశానికి ఇరు దేశాల అధికారులు కూడా హాజరయ్యారు. జెలెన్ స్కీని ఆలింగనం చేసుకున్న మోదీ ఆత్మీయంగా వీపు తట్టారు. అనంతరం ఇరువురు అనేక అంశాలపై చర్చించుకున్నారు. జెలెన్ స్కీతో చర్చలు ఎంతో ఫలప్రదంగా సాగాయని మోదీ పేర్కొన్నారు. ఉక్రెయిన్ తో ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేసుకోవడంపై భారత్ ఆసక్తిగా ఉందన్న విషయాన్ని జెలెన్ స్కీకి తెలియజేశానని వెల్లడించారు.

ప్రస్తుత సంక్షోభం నేపథ్యంలో, మానవీయ విలువల ఆధారిత దృక్పథాన్ని విశ్వసిస్తుందని, శాంతి స్థాపనకు చర్చలు, దౌత్య విధానాలే మార్గమని నమ్ముతున్నామని జెలెన్ స్కీకి తెలియజేసినట్టు మోదీ వెల్లడించారు.

### ఏయూ వ్యవహారాలపై త్వరలోనే చర్యలు : ఆరేటి

జరిపి చర్యలు తీసుకుంటుంది.

ఏయూలో నామినేషన్ ప్రాతిపదిక జరిగిన సివిల్ కాంట్రాక్టులు మరియు సొంత జాగీరులా తమ అనుంగులకు కేటాయించిన క్యాంటీన్ లపై చర్యలు ఉంటాయి.

ఏయు వి సి మరియు ఇతర అధికారులు నిత్యం విద్యార్థులకు అందుబాటులో ఉండేలా చేస్తాం.

విశ్వవిద్యాలయాలను ఆదర్శంగా తీర్చిదిద్దేందుకే ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తుంది.

ఏయూ అధికారులను విద్యార్థులకు దూరం చేసే మూడంచెల ఇనుపకంచెల వ్యవస్థను తొలగించేలా ప్రభుత్వానికి నివేదిక ఇస్తాం.

### ఏపీ మంత్రులకు శాఖల కేటాయింపు

నాదెండ్ల మనోహర్ - ఆహార, పౌర సరఫరాలు వినియోగదారుల వ్యవహారాలు

పి.నారాయణ - మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్‌మెంట్

వంగలపూడి అనిత - హోంశాఖ, విపత్తు నిర్వహణ

సత్యకుమార్ యాదవ్-వైద్య ఆరోగ్యం,కుటుంబసంక్షేమ శాఖ

నిమ్మల రామానాయుడు - జలవనరుల అభివృద్ధి శాఖ

ఎన్.ఎమ్.డి.ఫరూక్ - మైనార్టీ, న్యాయశాఖ

ఆనం రామనారాయణరెడ్డి - దేవాదాయశాఖ

పయ్యావుల కేశవ్ - ఆర్థిక, ప్రణాళిక, కమర్షియల్ ట్యాక్సెస్, శాసనసభ వ్యవహారాలు

అనగాని సత్యప్రసాద్ - రెవెన్యూ, రిజిస్ట్రేషన్స్, స్టాంప్స్ శాఖ

కొలుసు పార్థసారధి - గృహ నిర్మాణం, సమాచార శాఖ

డోలా బాలవీరాంజనేయస్వామి - సాంఘిక సంక్షేమం, సచివాలయ, వాలంటీర్ వ్యవస్థ

గొట్టిపాటి రవి కుమార్ - విద్యుత్ శాఖ

కందుల దుర్గేష్ - పర్యాటక, సాంస్కృతిక శాఖ, సినిమాటోగ్రఫీ

గుమ్మడి సంధ్యారాణి - గిరిజన, మహిళా, శిశు సంక్షేమ శాఖ

బీసీ జనార్థన్ రెడ్డి - రోడ్లు, భవనాలు, మౌలిక వసతులు

టీజీ భరత్ - పరిశ్రమలు, వాణిజ్యం

ఎస్.సవిత - బీసీ వెల్ఫేర్, చేనేత సంక్షేమం, జౌళి

వాసంశెట్టి సుభాష్ - కార్మిక శాఖ

కొండపల్లి శ్రీనివాస్ - చిన్న తరహా పరిశ్రమలు, సెర్ప్, ఎన్ఆర్ఐ వ్యవహారాలు

మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి - రవాణా, యువజన సర్వీసులు, క్రీడలు

## ఆంధ్ర యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్లపై న్యాయ విచారణకు డిమాండ్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** గత ఐదు సంవత్సరాలగా నిరంకుశ పరిపాలనకు నిలయమైనటువంటి ఆంధ్ర యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ పివి ప్రసాద్ రెడ్డి పై న్యాయ విచారణ జరిపించాలని ఏయు ప్రసాద్ రెడ్డి బాధితులు డిమాండ్ చేశారు. ఈరోజు ఉదయం ఆంధ్ర యూనివర్సిటీ రిజిస్టర్ ఆఫీస్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరక్ష నిరసన దీక్షను చేపట్టారు ఈ కార్యక్రమంలో అందరికీ తిరిగి విధుల్లోకి తీసుకోవాలని అదేవిధంగా రద్దు చేసిన 28 సబ్జెక్టు లను పునరుద్ధరించాలని యూనివర్సిటీ నుంచి పంపి వేయాలని డాక్టర్ ఎం సురేష్ మేనన్ఈ సందర్భంగా కోరారు అదేవిధంగా నోటిఫికేషన్ లేకుండా నియమించినటువంటి అడ్జసెంట్ ఫ్యాకల్టీ మరియు ప్రొఫెసర్ వెంటనే రద్దు చేయాలని తొలగించాలని కోరారు అదేవిధంగా ప్రిన్సిపల్స్ ని ప్రిన్సిపాల్ గా తొలగించాలని ఈ సందర్భంగా కోరారు అదేవిధంగా ఆంధ్ర యూనివర్సిటీలో ఐదు సంవత్సరాలుగా జరిగిన అన్యాయాలపై న్యాయ విచారణ జరిపించాలని డాక్టర్ శ్రీనివాస్ ఈ సందర్భంగా కోరారు అదేవిధంగా తొలగించబడిన అసిస్టెంట్ ప్రొఫెసర్ కాంట్రాక్టులను తిరిగి నియమించాలని ఈ సందర్భంగా కోరటం జరిగింది ఈ కార్యక్రమంలో డాక్టర్ సురేష్ మీనన్ డాక్టర్ అర్జున్ ఆరేటి మహేష్ డాక్టర్ శ్రీనివాస్ డాక్టర్ భాను చింతాడ శ్రీను డాక్టర్ సూరి డాక్టర్ రాము తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ యోగ దినోత్సవంపై అవగాహన ర్యాలీ




**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** పట్నంలోని జార్జ్ క్లబ్ ఆధ్వర్యంలో జూన్ 21న జరపనున్న జాతీయ యోగ దినోత్సవాన్ని పురస్కరించుకొని యోగ గురువు రాందేవ్ బాబా పిలుపుమేరకు ఈ నెల 16 న ఆదివారం పట్నంలోని ప్రధాన ప్రాంతాల్లో యోగ పై అవగాహన ర్యాలీ ని నిర్వహించనున్నట్లు పతంజలి యోగాసమితి భారత స్వాభిమాన ట్రస్ట్ జిల్లా అధ్యక్షుడు బిశెట్టి దొరమ్మనాయుడు తెలిపారు. నిత్యం యోగా చేసే సభ్యులతో సుమారు 100 మంది పైగా పాల్గొని పలు ప్రాంతాల్లో మాట్లాడుతూ ఆరోగ్యంగా జీవించాలంటే యోగా ఒకటే సరైన మార్గం అని, శ్వాసపై ధ్యాస సంబంధిత ప్రాణయాలతో ఎ పతంజలిన్నో రోగాలకు చెక్ చెప్పే మార్గం యోగ తోనే సాధ్యమని అన్నారు. ఇతర యోగ సెంటర్ నుంచి కూడా అధిక సంఖ్యలో పాల్గొవాలని పిలుపునిచ్చారు. జూన్ 21 ఇంటర్నేషనల్ యోగ డే సందర్భంగా ప్రధానమంత్రి పిలుపుమేరకు భారీ స్థాయిలో మున్సిపల్ హై స్కూల్ గ్రౌండ్ నందు నిర్వహించేందుకు ముఖ్య అతిథులు యావన్మంది విచ్చేయనున్నారు. యోగ డే ని పురస్కరించుకొని పట్నంలోని వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో యోగ విద్యను నేర్చుకునేందుకు యోగ అసిస్టెంట్ శిక్షణ పొందిన ఉపాధ్యాయులు అందుబాటులో ఉన్నారని కావలసినవారు ఫోన్ ద్వారా 9848521738 సంప్రదించి అందుబాటులో తీసుకొచ్చేందుకు సిద్ధంగా ఉన్నాం అన్నారు. కార్యక్రమంలో జార్జ్ క్లబ్ అధ్యక్షులు, కార్యదర్శి బి ఎస్ ఎం కె జోగి నాయడు, బుద్ధ కాశీ విశ్వనాథ్, వి చంద్రశేఖర్, జి మంగయ్య, కె వి వి సత్యనారాయణ, కాండ్రేగుల చిన్న, కోలాపర్తికన్నబాబు, పెంటకోట సుబ్రహ్మణ్యం, ఆళ్ల సూర్య రామకృష్ణ, కొణతాల పెద్ద పాల్గొన్నారు.

## అనిట్స్‌లో ప్రపంచ రక్తదాతల దినోత్సవం



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** స్థానిక తగరపువలస పరిధి సంగివలస వద్ద గల అనిట్స్ ఆసుపత్రి లో శుక్రవారం ప్రపంచ రక్త దాతల దినోత్సవ కార్యక్రమం జరిగింది. ఆసుపత్రి కి చెందిన రక్తనిధి కేంద్రం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమం లో సుమారు 51 మంది రక్త దానం చేసారు.అనంతరం కేంద్రం ఆచార్యులు డాక్టర్ మల్లాది శర్మ మాట్లాడుతూ రక్తనిధి కేంద్రం సక్రమం గా పనిచేయాలంటే రక్త దాతల సేవలు ఎంతో అవసరం అని అన్నారు. ఈ సందర్భం గా ఆయన రక్త దాతలకు కృతజ్ఞతలను తెలియజేసి వారికి డోనర్ సర్టిఫికెట్లను అందజేశారు.కార్యక్రమం లో అనిట్స్ సిఈఓ డాక్టర్ చంద్రశేఖర్ రెడ్డి, వైద్య కళాశాల డీన్ డాక్టర్ సి వి సుధాకర్, ఆసుపత్రి అదనపు సూపరెండెంట్ డాక్టర్ ప్రతిమాదేవి, పెథాలజి విభాగాధిపతి డాక్టర్ భాగ్య లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## 19 నుంచి జర్నలిస్టులకు అపోలో ఆసుపత్రిలో ఉచిత వైద్య పరీక్షలు

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** సమాజ శ్రేయస్సు కోసం నిరంతరం శ్రమించే జర్నలిస్టులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించేందుకు యంత్రాంగం తరఫున ప్రత్యేక చర్యలు తీసుకున్నామని జిల్లా కలెక్టర్ డా.ఎ. మల్లికార్జున తెలిపారు. ఈ నెల 19వ తేదీ నుంచి అపోలో ఆసుపత్రిలో జర్నలిస్టుతో పాటు వారి జీవిత భాగస్వామికి కూడా ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించనున్నామని శుక్రవారం విడుదల చేసిన ఓ ప్రకటనలో పేర్కొన్నారు. 2023-24 సంవత్సరంలో అక్రిడిటేషన్ కలిగిన జిల్లాలోని జర్నలిస్టులందరి వివరాలు జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ ద్వారా అపోలో ఆసుపత్రి యాజమాన్యానికి పంపించామని చెప్పారు. సంబంధిత జాబితాను సమాచార పౌర సంబంధాల శాఖ కార్యాలయం నోటీసు బోర్డులో అందుబాటులో ఉంచామని వెల్లడించారు.

అక్రిడిటేషన్ కలిగి ఉన్న జర్నలిస్టులు ఆరిలోవలోని అపోలో ఆసుపత్రిలో 19వ తేదీ ఉదయం 8.00 నుంచి 9.30 గంటల మధ్యలో వైద్య పరీక్షలు చేయించుకోవాలని చెప్పారు. పరీక్షల అనంతరం రిపోర్టులు వచ్చాక వైద్యుడిని సంప్రదించి చెకప్ కూడా చేయించుకునేందుకు చర్యలు తీసుకున్నామని వివరించారు. వైద్య పరీక్షలు రోజుకు 50 మంది చొప్పున సోమవారం నుంచి శుక్రవారం వరకు నిర్వహిస్తారని స్పష్టం చేశారు. ఈ అవకాశాన్ని జిల్లాలోని జర్నలిస్టులందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

**ప్రాథమిక వివరాలు ఫోన్ ద్వారా తెలియజేయాలి**

ఈ నెల 19వ తేదీ నుంచి నిర్వహించనున్న వైద్య పరీక్షల నిమిత్తం అక్రిడిటేషన్ కలిగిన జర్నలిస్టులు ముందుగా వారితో పాటు వారి జీవిత భాగస్వామి ప్రాథమిక వివరాలను సమాచార పౌర సంబంధాల శాఖ కార్యాలయంలో ఈ నెల 17వ తేదీ నుంచి తెలియజేయాలని కలెక్టర్ ప్రకటనలో సూచించారు. పి.ఆర్.వో. కిశోర్ కు ఫోన్ నెం.80086 56504 ద్వారా తెలియజేయాలని చెప్పారు.

### హోం మంత్రిగా వంగలపూడి అనిత



అనంతరం తెలుగు మహిళ రాష్ట్ర అధ్యక్షురాలుగా బాధ్యతలు చేపట్టి గత ప్రభుత్వ హయాంలో మహిళా సమస్యల పైన మహిళల పై జరుగుతున్న దారుణాల పైన తన గళాన్ని బలంగా వినిపించారు. సోషల్ మీడియాలో తనను ట్రోల్ చేస్తున్న వెనక్కు తగ్గకుండా వంగలపూడి అనిత వైసిపి ప్రభుత్వం పాలనపై విరుచుకుపడ్డారు. 2024 ఎన్నికల్లో మళ్లీ పాయకరావుపేట నుంచి ఎమ్మెల్యేగా గెలిచి మంత్రి వర్గంలో చోటు దక్కించుకున్నారు. ఏకంగా హోం మంత్రిగా రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణ కోసం పనిచేయనున్నారు.

## క్షతగాత్రురాలికి ఆర్థిక సహాయం



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** ఇటీవల ప్రమాదం కు గురై నడవలేని స్థితి లో ఉన్న భీమిలి మండలం పెద నాగమయ్యపాలెం పంచాయితీ చిన నాగమయ్యపాలెం కు చెందిన బొడ్డు దుర్గయ్య, మసేనమ్మ ల కూతురు ఎర్రమ్మ కు శుక్రవారం ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. కార్యక్రమం లో పాల్గొన్న జనసేన పార్టీ భీమిలి జోన్ 2 వ డివిజన్ అధ్యక్షులు నీలాపు శంకర్ రెడ్డి బాధితురాలికి 10 వేల రూపాయిలను ఆర్థిక సహాయం గా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల జరిగిన ఎన్నికల ప్రచారం లో భాగం గా కూటమి అభ్యర్థి గంటా శ్రీనివాస రావు గ్రామా నికి వెళ్లి బాధి తురాలిని పరామర్శించి తాను తప్పక ఆదుకొంటానని హామీ ఇచ్చారని ఆయన అన్నారు. ఎం ఎల్ ఏ గా గెలిచిన గంటా శ్రీనివాసరావు ఇచ్చిన హామీ మేరకు హెల్పింగ్ హాండ్స్ అధ్యక్షురాలు గంటా శారద బాధితురాలికి తమ ద్వారా ఆర్థిక సహాయం అందజేశారన్నారు. కార్యక్రమం లో బొడ్డు రాజు, నాగేశ్వరరావు, శేషు, నర్సింహరాజు తదితరులు పాల్గొన్నారు.

**పంచాంగం**

శనివారం 15-06-2024
క్రోధి నామ సంవత్సరము
ఉత్తరాయణం, గ్రీష్మరుతువు
జ్యేష్ఠమాసం

| | |
|---|---|
| తిథి | : శు. నవమి రా. 12.35 |
| నక్షత్రం | : ఉత్తర ఉ. 07.31 |
| వర్జ్యం | : సా. 04.50 ల 06.36 |

## రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్‌కు ఆత్మీయ స్వాగతం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఒక్క రోజు ప్రత్యేక పర్యటనలో భాగంగా శుక్రవారం ఉదయం విశాఖపట్నం విచ్చేసిన కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ కు విశాఖ విమానాశ్రయంలో ఆత్మీయ స్వాగతం లభించింది. జిల్లా కలెక్టర్ డా. ఎ. మల్లికార్జున, జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్ పుష్పగుచ్ఛాలు అందజేసి కేంద్ర మంత్రికి స్వాగతం పలికారు. పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు స్వాగతం పలికిన వారిలో ఉన్నారు.

## జూనియర్లకు మంత్రి పదవులివ్వడాన్ని ఆహ్వానిస్తాం : అయ్యన్నపాత్రుడు

'జూనియర్లకూ మంత్రులుగా పనిచేసే అవకాశం ఇవ్వాలి. వారికి పదవులివ్వడాన్ని ఆహ్వానిస్తాం. సీనియర్లుగా ప్రోత్సహిస్తాం, అండగా ఉంటాం' అని నర్సీపట్నం ఎమ్మెల్యే, మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు చెప్పారు. సచివాలయంలో ఆయన ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసి అభినందనలు తెలిపారు. అనంతరం విలేకర్ల ప్రశ్నలకు సమాధానమిస్తూ.. 'ఐదుసార్లు మంత్రిగా, ఒకసారి ఎంపీగా పనిచేశా.. మిగిలిన వారికీ అవకాశం ఇవ్వాలి కదా? సీనియర్లకు మంత్రి పదవులు ఇవ్వలేదంటున్నారు.. 25 ఏళ్లకే ఎన్టీఆర్ నాకు మంత్రిపదవి ఇచ్చారు. అప్పుడు సీనియర్లు బాధపడ్డారా? మంత్రిపదవి రానివారిని చంద్రబాబు ఓదార్చాలా? మాకు ఎమ్మెల్యే టికెట్ ఇవ్వడమే గొప్ప.. మళ్లీ ఓదార్పు ఒకటా?' అని వ్యాఖ్యానించారు.

**ఆ అధికారుల్ని చంద్రబాబు వదిలినా మేం వదలం**

'కొందరు అధికారులు ఓవర్‌గా ప్రవర్తించారు. అందులో పోలీసుశాఖ ఒకటి. అలాంటి వారిని చంద్రబాబు క్షమించినా, మేము క్షమించే ప్రసక్తే లేదు. ఏ కారణం లేకుండానే మా కార్యకర్తల్ని స్టేషన్‌లో కొట్టారు. అలాంటి అధికారుల జాబితా మా దగ్గర ఉంది. కళ్లముందు గొంతు కోస్తుంటే నవ్వుతూ ఉండమంటారా? చట్టపరంగానూ చర్యలు తీసుకుంటాం' అని స్పష్టం చేశారు.

**ఇది కూటమి విజయం**

'ఇది కూటమి సాధించిన విజయం.. ప్రజలే వైకాపాకు రిటర్న్ గిఫ్ట్ ఇచ్చారు. రాష్ట్రం కోసం ఇబ్బంది పడతాం. అవసరమైతే ప్రాణాలిస్తాం. నాకు జీవితాన్నిచ్చింది ఎన్టీఆర్. పదిమందికీ పనికొచ్చే పార్టీ ఇది. చంద్రబాబు పాలన ఏంటో త్వరలో మీకే అర్థమవుతుంది' అని అయ్యన్నపాత్రుడు పేర్కొన్నారు.

## అనారోగ్యంతో మృతి చెందిన హోంగార్డు కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన జిల్లా ఎస్పీ మురళీకృష్ణ



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** మునగపాక పోలీస్ స్టేషన్ లో హోంగార్డు గా విధులు నిర్వహిస్తూ అనారోగ్యతో మృతి చెందిన జి.రామశేషు హెచ్.జి. నెం.429, వారి భార్య గేదెల ఉమకు ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలో విధులు నిర్వహిస్తున్న హోం గార్డులు ఒక రోజు డ్యూటీ అలవెన్స్. 3,84,820 రూపాయల నగదు చెక్ ను జిల్లా పోలీస్ కార్యాలయంలో కె.వి.మురళీకృష్ణ వారు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలో పనిచేస్తున్న హోంగార్డు ఎవరైనా విధి నిర్వహణలో మరణించిన లేదా పదవీ విరమణ పొందిన వారికి ఆర్థికంగా ఆదుకునేందుకు అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లాలలో పనిచేస్తున్న హోంగార్డులు అందరూ స్వచ్ఛందంగా వారికి వచ్చే ఒక రోజు డ్యూటీ అలవెన్స్ ను ఆర్థిక సహాయంగా అందచేస్తారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ బి.విజయ భాస్కర్, ఏ.ఓ బి.శారద, కార్యాలయ సిబ్బంది వరలక్ష్మి, రాజేష్ లు పాల్గొన్నారు.

విశాఖ సమాచారమ్
ప్రతులకు, ప్రకటనలకు
సెల్: 9393949345, 8247526179

విశాఖ సమాచారమ్

శనివారం 15-06-2024

## ఈశ్వరేచ్ఛ

ఒక కర్మకు ఒక ఫలితం నిర్దేశించిన వాడు ఈశ్వరుడు. ఆయన నిర్దేశించిన ఫలితం మనం చేసిన కర్మలకు వస్తున్నది. దాన్నే మనం "ఈశ్వరేచ్ఛ" అంటాం.

ఎవరు ఏ కర్మ చేస్తే వారికి దానికి తగిన ఫలితం వస్తుంది. ఆయన ఎవరి యందూ ప్రత్యేక బుద్ధి కలిగి ఉండడు. ఆయన సాక్షి. కాబట్టే ఈ కర్మలు నమోదై, ఆయా కర్తవ్య పాలనానికి ఆయా ఫలితాలు పొందుతున్నాం.

ప్రతి మనిషికీ ప్రతీ సంఘటనకీ తన హద్దు ఒకటి తనకు ఉంటుంది. భక్తుడే కావచ్చు, జ్ఞాని కావచ్చు, యోగి కూడా కావచ్చు. తన అంతస్థును పరిధిని అతిక్రమించకూడదు.

అంతస్థు అంటే ధనం, ఐశ్వర్య సంబంధితం కాదు. ఉద్యోగం చేస్తున్నచోట మనతో కలిసి పనిచేసే వ్యక్తిని తక్కువగా చూడటం ధర్మం కాదు. (అవతల వ్యక్తి సేవకా వృత్తిలో ఉన్న ప్పటికీ) ఒకరు సేవ్యుడు, ఒకరు సేవకుడు. అంతవరకే. ఆ హద్దు మీరవద్దు. ఏ అంతస్థులో, ఏ ఉద్యోగంలో, ఏ విధి నిర్వహణలో ఉన్నా మన పరిధి దాటకూడదు. దాన్ని దాటితే ధర్మాన్నిఅతిక్రమించిన దోషం కలుగుతుంది.

శ్రీరాముడు మానవుడుగా వచ్చాడు. మానవుడుగా జీవించాడు. యుద్ధంలో రావణుని ఎదిరించాడు, సంహరించాడు. స్వయం ఈశ్వరుడే వచ్చి నువ్వు ఆ విష్ణువువే, ఆ "ఈశ్వర" అంశ అని చెప్పినా ఆంతర స్థితిలో ఏమున్నా లౌకిక జీవన విధానంలో తాను ఎప్పుడూ మనుష్యుడు గానే ఉన్నాడు. దైవాంశ ఉన్నదని మహిమలు చూపలేదు. మానవుడిగా తన పరిథి దాటలేదు. తన పరిథిని అతిక్రమించలేదు.

శ్రీకృష్ణుడు కురుక్షేత్ర యుద్ధంలో భీష్మునికి తన పరిథేమిటో తెలియవచ్చేలా చేసాడు. భీష్ముడు దైవీశక్తులు కలవాడు. దైవాంశ సంభూతుడు. వసువులలో ఒకడు.

కురుక్షేత్రంలో భీష్ముడు యుద్ధమత్తుడై ఒళ్ళుమరచి తన దైవీశక్తులను ప్రకటిస్తూ, పాండవ సేనను చీల్చి చెండాడుతూ, అర్జునుని మీద కూడా తన దైవీ శక్తులను ప్రకటించి యుద్ధం చేసాడు. భీష్ముడు మీరుతున్న మానవ పరిధిని సహించక, మానవునిగా యుద్ధం చేయక అంతస్థుని, పరిథిని మించి దైవీ శక్తులను ప్రకటిస్తున్నాడు కనుక ఆయుధం పట్టనన్న కృష్ణుడు భీష్ముని మీదకు ఉరికాడు.

భీష్ముడు తప్పు తెలుసుకొని అస్త్రాలను వదిలి కృష్ణుని దండన స్వీకరించడానికి సిద్ధపడ్డాడు.

సంపూర్ణ అవతారమైనా ధర్మం విషయంలో మనుష్యులతో మమేకమైనప్పుడు కృష్ణుడు ఎక్కడా పరిథిని మీరలేదు.

గీతలో "నీ కర్తవ్యం యుద్ధం చేయడం. యుద్ధం చెయ్యి, గెలిస్తే రాజ్యం , ఓడితే స్వర్గం" అన్నాడు తప్ప.. "ఏం జరిగినా నేనున్నాను, మీ అందరినీ కాపాడతా" అని చెప్పలేదు.

నువ్వు చేయవలసింది, నీ పరిథిలో చేయమని చెప్పాడు. 'ధర్మంపాటించు' అన్నాడంతే. కాపాడే కర్తవ్యం తన మీద పెట్టుకోలేదు.

కాల స్వరూపాన్ని గీతలో అర్జునునికి చూపాడు..."నేను మీకు ఫలితం ఇచ్చేయడం కాదు. నువ్వు యుద్ధం చేయబోతున్నావు. మీరు యుద్ధం గెలవబోతున్నారు. వారు చనిపోబోతున్నారు. మీరు రాజ్యం చేస్తారు" అని చూపించాడే తప్ప "నేను మీకిచ్చేస్తున్నాను" అని చెప్పలేదు. అలా ఐతే కురుక్షేత్ర యుద్ధం లేకుండానే ఇచ్చేయవచ్చు కదా ! అలా చేయలేదు.

అంటే... మనం చేసే కర్మలకు తగిన ఫలితమే మనకు వస్తుంది. "ఈశ్వరేచ్ఛ" అంటే కూడా అదే. ఏ కర్మకు ఏ ఫలితాన్నివ్వాలో నిర్దేశించడం తప్ప మరోటికాదు.

### ఐ-హబ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి వర్గం మొబైల్ నంబర్లు & ఇ.మెయిల్స్

1. ఎస్ .చంద్రబాబు నాయుడు, ముఖ్యమంత్రి, మొబైల్ : 99635-10004, 97057-10004.
2. కె. పవన్ కళ్యాణ్ , ఉప ముఖ్యమంత్రి, మొబైల్ : 93813-09696, pawan.k786@gmail.com
3. ఎన్. లోకేష్, మొబైల్ : 0863-2499999, lokeshnara@gmail.com.
4. కె. అచ్చెన్నాయుడు, మొబైల్ : 94401- 96777, katchan-naidu@gmail.com.
5. కొల్లు రవీంద్ర, మొబైల్ : 99851-22254, kolluravindra@gmail.com.
6. నాదెండ్ల మనోహర్, మొబైల్ : 98490-00006, nadendala-manohar@ gmail.com
7. పి.నారాయణ, మొబైల్ : 98481-72501, narayanapongu-ru@gmail.com
8. వంగలపూడి అనిత, మొబైల్ : 80994-88888, 90955-48888, anithavangalapudi@gmail.com
9. సత్యకుమార్ యాదవ్, మొబైల్ : 98105-09999, 74829-99999, satyaosd@gmail.com
10. ఎన్. రామానాయుడు, మొబైల్ : 92477-31129, ramanaidunimmala@gmail.com
11. ఎన్.ఎం.డి.ఫరూక్, మొబైల్ : 98496-99920, ministerfa-rook@gmail.com
12. ఎ.రామనారాయణరెడ్డి, మొబైల్ : 98490- 48855, 94412-20555, ananmramanarayanareddy, 139@gmail.com
13. పయ్యావుల కేశవ్, మొబైల్ : 98480-32984, payyavu-lakeshav@gmail.com
14. ఎ. సత్య ప్రసాద్, మొబైల్ : 99120-77777, 96764-47777, anaganimla@hotmail.com
15. కె. పార్థసారధి, మొబైల్ : 98483-04112, 96983-59999, nitinkrishna1811@gmail.com
16. డి. వీరాంజనేయస్వామి, మొబైల్ : 98491-94903, doctor-swamydola@gmail.com
17. జి. రవికుమార్, మొబైల్ : 98485-25717, gravikumarm-laaaddanki@gmail.com.
18. కందుల దుర్గేష్, మొబైల్ : 91128-99999, laksh-midurgesh@gmail.com
19. జి.సంధ్యారాణి, మొబైల్ : 94916-99633, sandhyatdp@gmail.com
20. బి.సి. జనార్ధనరెడ్డి, మొబైల్ : 94944-94944, 94410-43333, bcjreddy2@gmail.com
21. టి.జి. భరత్, మొబైల్ : 98483-59999, tgbharath@hotmail.com.
22. ఎస్.సవిత, మొబైల్ : 94406-10201, 83091-70485, savithahpe1@gmail.com.
23. వాసంశెట్టి సుభాష్, మొబైల్ : 95344-44999, subashfor-rcp@gmail.com.
24. కొండపల్లి శ్రీనివాస్, మొబైల్ : 91771-12349, skondapal-li9@gmail.com
25. ఎం.రామ్ ప్రసాద్ రెడ్డి, మొబైల్ : 63610-27470, prasadreddy3@gmail.com.

# మాట నిలబెట్టుకున్న నూతన ప్రభుత్వం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీ మేరకు ముఖ్య ముఖ్యమంత్రి చంద్రబాబు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు చర్యలు తీసుకోవడం శుభ పరిణామమనీ శాసనసభ్యుడు కొణతాల రామకృష్ణ హర్షం వ్యక్తం చేశారు... ఆయన శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు.. పేదల కోసం ఇచ్చిన హామీలు నెరవేరుస్తూ ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన వెంటనే 5 హామీలు అమలు చేస్తూ సంతకాలు చేయడం చారిత్రాత్మక నిర్ణయం అన్నారు.. 16, 347 పోస్టులతో మెగా డీఎస్సీ ప్రకటించటం నిరుద్యోగులకు వరమన్నారు. అలాగే పేద ప్రజలు ఎదురుచూస్తున్న నాలుగు వేల రూపాయలు పెన్షన్ ఇచ్చేందుకు సంతకం చేయడం మంచి పరిణామమ్ అన్నారు ఏప్రిల్, మే, జూన్ నెలలకు ఒక్కింటి గాను బాకీ 1000 రూపాయలు కలిపి 7000 మొత్తం చెల్లించడంతో పాటు .బ్రతకలేక దిగలుగా ఉన్న దివ్యాంగులకు పెంచిన పింఛన్ 6000 రూపాయలు తో పాటు ఏప్రిల్, మే, జూన్ నెలల బాకీ కలిపి మొత్తం 12,000 చెలిస్తాం అని ప్రభుత్వం చర్యలు తీసుకోవడం హర్షణీయమన్నారు, రైతులను ఆందోళనకు ఆవేదనకు గురిచేసిన ల్యాండ్ టైటిల్ యాక్ట్ రద్దు చేస్తూ సంతకం చేయటం విశేషం అన్నారు. అలాగే నైపుణ్య అభివృద్ధికి చర్యలు చేపట్టడం నిరుద్యోగ యువతకు మేలు చేకూరుస్తుందన్నారు.. సామాన్యులు పేదలు కోసం తిరిగి అన్నా క్యాంటీన్లను పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకోవడం అభినందనీయమని అన్నారు. తిరుపతి లో రాజకీయ ప్రమేయం లేకుండా ప్రక్షాళన దిశగా అడుగులు వేయడం మంచి పరిణామం అని హర్షం వ్యక్తం చేశారు రాబోయే రోజులులో రాష్ట్రంలో మంచి పాలనకు ఆస్కారం ఏర్పడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా ప్రభుత్వం మొదటి రోజు నుండి పనిచేయటం ప్రారంభించిందని అనటానికి మొదటి రోజే బీజం పడటం పట్ల కొణతాల రామకృష్ణ ఈ సందర్భంగా ఆనందం వ్యక్తం చేశారు..

# మాట నిలబెట్టుకున్న నూతన ప్రభుత్వం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** శుక్రవారం దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ విశాఖ పోర్టు చైర్మన్ డా.మాదయ్యాన్ అంగముత్తు,ఐఏఎస్‌ని కలసి మర్యాద పూర్వకంగా కలిసి పోర్టు ఆవరణ లో నివసించే జనావాస ప్రాంతాల్లో కాలుష్యం వలన తన దక్షిణ నియోజకవర్గ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని , పెద్ద మనసుతో స్పందించి త్వరితగతిన కాలుష్య నివారణకు చర్యలు తీసుకోవాలని వినతిపత్రం అందజేశారు. కొబ్బరి తోట ప్రాంతం నుంచి పెరి రోడ్డు వరకు ఆధునీకరించి కాలువకు ఇరువైపులా గ్రీనరీ ఏర్పాటు చేయాలని, సిఎస్ఆర్ ఫండ్స్ ద్వారా కమ్యూనిటీ హాల్స్ నిర్మించాలని కోరారు. కాలుష్యంపై వేసే ప్రతి అడుగులో మీకు పూర్తి సహకారం అందిస్తామని తెలియజేశారు. తరువాత పోర్ట్ చైర్మన్ గారికి ఎమ్మెల్యే వంశీకృష్ణ యాదవ్ గారు బొకే అందజేసి శాలువాతో సత్కరించారు. , ఎమ్మెల్యే గా గెలిచిన వెంటనే ప్రజా సమస్యలపై చొరవ తీసుకొని తన దృష్టికి తీసుకువచ్చినందుకు వంశిని చైర్పర్సన్ అభినందించి త్వరలో కాలుష్యనివారణ చర్యలు తీసుకొని వంశీగారు చెప్పినట్లుగా ప్రజారోగ్యాన్ని కాపాడతామన్నారు.

అనంతరం పోర్ట్ చైర్మన్ వంశీకి మెమోంటోనూ అందజేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ యాదవ్ గారు మాట్లాడుతూ గతంలో పనిచేసిన అధికారుల మాదిరి కాకుండా కాలుష్యం వలన ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు తెలుసు కొని పోర్టు చైర్మన్ డా. అంగముత్తు పెద్ద మనసుతో సానుకూలంగా స్పందించడంతో పాటు చుట్టుప్రక్కల ప్రజలు ఎదుర్కొంటున్న మరిన్ని సమస్యలు కూడా పరిష్కరిస్తానని చెబుతూ పోర్టు అభివృద్ధికోసం తమతో కలసి పనిచేస్తానని తెలపడంతో దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణ యాదవ్ గారు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ విశాఖ పోర్టును దేశంలో అగ్రగామిగా నిలబెట్టడానికి అహర్నిశలు కృషిచేస్తున్న ఇటువంటి నిజాయితీపరుడు, మంచి పేరున్న అధికారి మన వైజాగ్ పోర్ట్ చైర్మన్ గా రావడం దక్షిణ నియోజకవర్గ ప్రజల అదృష్టమని కొనియాడారు.

# ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ రద్దు.. రాష్ట్ర వ్యాప్తంగా రైతులు, న్యాయవాదుల సంబరాలు



తిరుపతిలో హర్షం వ్యక్తం చేసి.. మిఠాయిలు పంచుతోన్న ఎమ్మెల్యే శ్రీనివాసులు

అమరావతి: ఏపీ ల్యాండ్ టైట్లింగ్ యాక్టును రద్దు చేయడంతో రాష్ట్ర వ్యాప్తంగా రైతులు, న్యాయవాదులు సంబరాలు చేసుకుంటున్నారు. నల్ల చట్టాన్ని రద్దు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. తిరుపతిలో న్యాయవాదులు, స్థానిక ఎమ్మెల్యే శ్రీనివాసులు మిఠాయిలు పంచి హర్షం వ్యక్తం చేశారు. పల్నాడు జిల్లా సత్తెనపల్లిలో తెదేపా లీగల్ సెల్ అధ్యక్షుడు మద్దినేని వెంకటచలపతిరావు ఆధ్వర్యంలో న్యాయదేవత విగ్రహానికి పూలమాల వేశారు. ల్యాండ్ టైట్లింగ్ చట్టం రద్దు చేసిన చంద్రబాబుకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం న్యాయస్థానాల వద్ద ఉన్న వారికి స్వీట్స్ పంపిణీ చేశారు.

గన్నవరం నియోజవకర్గం రంగన్నగూడెం రైతులు ల్యాండ్ టైట్లింగ్ యాక్టు రద్దుపై సంబరాలు చేసుకున్నారు. రైతు ఆళ్ల వెంకటగోపాలకృష్ణారావు నేతృత్వంలో రీసర్వే చేసిన పొలాల్లో వేసిన జగనన్న సర్వే రాళ్లను ధ్వంసం చేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు చిత్రపటానికి నాయకులు, రైతులు పామాయిల్ గింజలతో అభిషేకం నిర్వహించి కృతజ్ఞతలు తెలిపారు. రీసర్వే పాసు పుస్తకాల ప్రతులను దహనం చేశారు.

# సిమ్, ల్యాండ్‌లైన్ నంబర్లకు ఛార్జీలు విధించవద్దు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** కొత్త మొబైల్, ల్యాండ్ ల్కెన్ నంబర్లకు ఛార్జీలు విధించే ప్రతిపాదనలను టెలికాం నియంత్రణాధికార సంస్థ (ట్రాయ్) విరమించుకోవాలని కన్సూమర్ ఆర్గన్కెజేషన్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కాండ్రేగుల వెంకటరమణ డిమాండ్ చేశారు. ఆర్థిక వనరులుగా ఫోన్ నెంబర్ల కేటాయింపును భావించడం తగదన్నారు. ఈ మేరకు ట్రాయ్‌కు పంపిన లేఖను శుక్రవారం ఆయన ప్రసార మాధ్యమాలకు విడుదల చేశారు. గతేడాది డిసెంబర్‌లో పార్లమెంటు ఆమోదించిన టెలికాం చట్టంలో ఉన్న మొబ్కెల్ నెంబర్‌కు ఛార్జీ వసూలు చేయాలన్న నిబంధనను తొలగించాలని కోరారు. టెలికాం ఆపరేటర్ల నుంచి ఈ ఛార్జీలు వసూలు చేయాలన్నది ట్రాయ్ ప్రతిపాదన అయినప్పటికీ ఆర్థిక భారం వినియోగదారులపై పడుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. సిమ్ కార్డు, ల్యాండ్ ల్కెన్ నంబర్లకు ఛార్జి వసూలు చేయాలని ట్రాయ్ ఆదేశిస్తే, రిలయన్స్, జియో, భారతీ ఎయిర్‌టెల్, వొడాఫోన్ ఐడియా మొదలగు టెలికాం దిగ్గజాలు ఆ వ్యయాలను వినియోగదార్ల నుంచి వసూలు చేసే అవకాశం ఉందన్నారు. ఆయా కంపెనీలు వినియోగదార్లను పోస్ట్‌పెయిడ్ ప్లాన్‌లకు మారేలా ఒత్తిడి చేయవచ్చన్నారు. ఒక నంబరుకు ఒకేసారి (కనెక్షన్ ఇచ్చినప్పుడు) లేదా ఏడాదికి/ఒక నిర్దిష్ట కాలావ్యవధికి ఇంత ... అని ఛార్జీ వసూలు చేయాలన్న యోచన సమంజసం కాదన్నారు. అదే విధంగా వ్యానిటీ నంబర్లకు కేంద్రీకృత వేలం నిర్వహించే ప్రతిపాదనను ట్రాయ్ విరమించుకోవాలన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న వినియోగదారుల సంఘాల ప్రతినిధులు, వినియోగదారుల హక్కుల రక్షణ ఉద్యమకర్తలు కొత్త మొబ్కెల్, ల్యాండ్ ల్కెన్ నంబర్లకు ఛార్జీలు విధించే ప్రతిపాదనలపై అభ్యంతరాలను advbbpa@trai.gov.in, jtadvbbpa-1@trai.gov.in లకు ఈ మెయిల్ ద్వారా పంపాలని వెంకటరమణ సూచించారు. 'రివిజన్ ఆఫ్ నేషనల్ నంబరింగ్ ప్లాన్' పేరిట ట్రాయ్ విడుదల చేసిన పత్రంపై దేశవ్యాప్తంగా ఆర్టీఐ చట్టం సెక్షన్ 4 (1) (సి) ప్రకారం చర్చించాలని కన్సూమర్ ఆర్గన్కెజేషన్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కాండ్రేగుల వెంకటరమణ డిమాండ్ చేశారు. ఇందుకు సంబంధించిన పూర్తి సమాచారం కోసం trai.gov.in/release-publication/consultation వెబ్‌సైట్‌ను సందర్శించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. తక్షణం ట్రాయ్ చేసిన సిఫార్సులను కేంద్ర ప్రభుత్వం త్రిప్పిపంపాలన్నారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కల్యాణోత్సవ వేడుకలకు సర్వం సిద్ధం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖపట్నం జూన్ 14 పోర్టు ఏరియాలోని శ్రీ శృంగమని పర్వతంపై వెంచేసియున్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణోత్సవ వేడుకలకు సర్వం సిద్ధం చేశామని ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీనివాసరావు తెలియజేశారు. ఈనెల 17 నుండి 23వ తేదీ వరకు ఈ వేడుకలు నేత్రపర్వంగా జరుగుతాయి. 17న విశ్వక్సేన పూజ, పుణ్యాహవాచనం 18వ తేదీ సాయంత్రం 6.30గంటలకు మేళతాళాలు మంగళ వాయిద్యాలతో శ్రీవారి కళ్యాణాన్ని దేదీప్యమానంగా నిర్వహిస్తారు.19వ తేదీన సుప్రభాత సేవ, హెూమాలు,20న పండిత గోష్టి, మహాదాశీర్వచనం ఉంటుంది.21వ తేదీ మధ్యాహ్నం 4 గంటలకు శ్రీ స్వామి వారి తెప్పోత్సవం,22వ తేదీన పూర్ణాహుతి, సముద్రస్నానం, జరుగుతుంది. 23న శ్రీ పుష్పయాగం, రుత్వికసన్మానంతో ఉత్సవాలు ముగుస్తాయి. 29వ తేదీ మధ్యాహ్నం 12 గంటలకు ఆలయ ఆవరణలో మహా అన్నదాన కార్యక్రమం జరుగుతుంది.ఈ ఉత్సవాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఈఓ శ్రీనివాసరావు కోరారు.

## రెండు రోజులుగా క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమములు



**చోడవరం, (విశాఖ సమాచారమ్):** చోడవరం మండలం రాయపు రాజుపేట గ్రామంలో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమంతో పాటు మంచినీటి హ్యాండ్ బోర్లు రెండింటిని ఆర్ అండ్ బి ఎస్ సిబ్బందితో రిపేర్ చేయించడం జరిగిందని సర్పంచ్ రామ నాయుడు గారు తెలిపారు ఇందులో భాగంగా ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని సైడ్ కాలంలో క్లీనింగ్ వాటికి సమీపంలో ఉన్న పిచ్చి తుప్పలను చెత్తకుప్పలను తొలగించడం జరిగింది తెలిపారు నేను సర్పంచ్ గా గెలిచి మూడు సంవత్సరాల రెండు నెలలు కానున్నదని ఇప్పటివరకు పార్టీలకతీతంగా మెరుగైన సేవలందించి ప్రజల్లో గుర్తింపు పొందామని ఈ కొత్త ప్రభుత్వంలో ఎమ్మెల్యే కే ఎస్ ఎన్ ఎస్ రాజు గారి ఆధ్వర్యంలో ఎన లేని సేవలు అందించుటకు గ్రామ కార్యదర్శి కార్యకర్తలతో పాటు సిద్ధంగా ఉన్నామని తెలిపారు.

## డిగ్రీ కళాశాలలో రక్తదానంపై అవగాహన



**చోడవరం, (విశాఖ సమాచారమ్):** చోడవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం ఎన్ఎస్ఎస్ఆధ్వర్యంలో ప్రపంచ రక్త దాన దినోత్సవం సందర్భంగా అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాలవైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి కిరణ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి రక్తదానం ఆవశ్యకతని గుర్తించుకోవాలన్నారు. కళాశాల కోఆర్డినేటర్ డాక్టర్ బి రత్న భారతి, కళాశాల ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ బిచ్చమ్మ, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డి మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న కేపీ అగ్రహారం యువకులు



**చోడవరం, (విశాఖ సమాచారమ్):** బుచ్చయ్యపేట మండలం కేపీ అగ్రహారం గ్రామానికి చెందిన జామి సత్తిబాబు అనే వ్యక్తి అనారోగ్యంతో గత నెల రోజులుగా గాజువాక ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. అక్కడ వారికి డబ్బులు కట్టే సోమతి లేక కేజీహెచ్ ఆస్పత్రిలో చేరారు. వారి చేతుఖర్చులు నిమిత్తం కనీసం డబ్బులు లేని పరిస్థితి ఏర్పడింది. ఈ విషయం తెలుసుకున్న గ్రామంలో కొంతమంది కుర్రవాళ్ళు, వారి తోటి స్నేహితుల సాయంతో 35 వేల రూపాయలు శుక్రవారం ఆర్థిక సాయం చేశారు.

# ఈ 5 తెల్లటి పదార్థాలు కిడ్నీకి విషం



కిడ్నీలు ఆరోగ్యంగా ఉండాలంటే ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం చాలా ముఖ్యం, వాటి పనితీరు దెబ్బతింటుంది మరియు శరీరంలో టాక్సిన్స్ పేరుకుపోతాయి. రోజూ ఏ తెలుపు రంగు పదార్థాలు తింటే కిడ్నీలు పాడవుతాయో తెలుసుకోండి.

శరీరంలోని అతి ముఖ్యమైన అవయవాలలో కిడ్నీలు ఉన్నాయి. శరీరంలో రెండు కిడ్నీలు చాలా ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. మూత్రపిండాలు రక్తాన్ని ఫిల్టర్ చేయడానికి, శరీరంలో పేరుకుపోయిన విష మరియు మురికి పదార్థాలను తొలగించడా నికి, హార్మోన్లను ఉత్పత్తి చేయడా నికి, ఖనిజాలను సమతుల్యం చేయడానికి మరియు శరీరంలో ద్రవ సమతుల్యతను నిర్వహించ డానికి పని చేస్తాయి.

కిడ్నీ ఆరోగ్యంగా ఉంచుకోవడం ఎలా? మూత్రపిండాలు ఆరోగ్యంగా మరియు దృఢంగా ఉండాలంటే ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం చాలా ముఖ్యం. కొన్ని ఆహార పదార్థాలు, ముఖ్యంగా తెలుపు రంగు వస్తువులు మూత్రపిండాలను తీవ్రంగా దెబ్బతీస్తాయని మరియు రాళ్ళు ఏర్పడటానికి దారితీ స్తుందని నమ్ముతారు. అంటే మీరు కిడ్నీలను కాపాడుకోవా లంటే, మీరు వాటిని అధికంగా తీసుకోవడం మానుకోవాలి.

**రొట్టె(బ్రెడ్)** మీరు మీ కిడ్నీలు దెబ్బతినకుండా కాపాడుకోవాలనుకుంటే, మీరు గోధుమ రొట్టెని నివారించాలి, అయితే, వైట్ బ్రెడ్‌కు బదులుగా హెూల్ వీట్ బ్రెడ్ ఆరోగ్యకరమైన ఎంపిక, కానీ మీరు కిడ్నీ రోగి అయితే , కాబట్టి మీరు రిఫైన్డ్ బ్రెడ్ తినాలి. నిజానికి, గోధుమ రొట్టెలో ఎక్కువ పీచు ఉంటుంది కాబట్టి కిడ్నీ ఆరోగ్యానికి అవసరమైన భాస్వరం మరియు పొటాషియం తక్కువగా ఉంటుంది.

**అరటిపండ్లు** : అరటిపండు ఆరోగ్యకరమైన పండు అనడంలో సందేహం లేదు, అయితే ఇందులో సోడియం తక్కువగా ఉన్నప్పుడు పొటాషియం ఎక్కువగా ఉంటుంది. ఇది మీ శరీరంలో పొటాషియం స్థాయిని పెంచుతుందని అర్థం. పొటాషియం అధిక మొత్తంలో మూత్ర పిండాలకు హానికరం అని గుర్తుంచుకోండి.

**పాల ఉత్పత్తి** : సహజంగానే పాల ఉత్పత్తులు వివిధ విటమిన్లు మరియు పోషకాలతో సమృద్ధిగా ఉంటాయి. వాటిలో ప్రోటీన్, ఫాస్పరస్ మరియు పొటాషియం కూడా పుష్కలంగా కనిపిస్తాయి. కిడ్నీ వ్యాధి ఉన్నవారిలో భాస్వరం అధికంగా ఉండే ఆహారాన్ని ఎక్కువగా తీసుకోవడం ఎముకల ఆరోగ్యానికి హానికరం అని గుర్తుంచుకోండి.

**ఉప్పు** : ఉప్పు సోడియం యొక్క అతిపెద్ద మూలం మరియు ఉప్పుతో కూడిన ఆహారాలు కూడా. వీటిని తీసుకోవడం వల్ల మీ కిడ్నీలకు హాని కలిగించే రక్తపోటు పెరుగుతుంది. మీ ఆహారంలో ఉప్పుకు బదులుగా మూలికలు సుగంధాలను ఎక్కువగా ఉపయోగించండి.

**చక్కెర** : షుగర్ తీసుకోవడం వల్ల ఎలాంటి సమస్య లేకపోయినా శరీరంలో షుగర్ లెవెల్ పెరగడం వల్ల కిడ్నీలకు ప్రమాదకరం. రక్తంలో చక్కెర స్థాయి 180 mg/dl దాటిన తర్వాత, మూత్రపిండాలు చక్కెరను మూత్రంలోకి విడుదల చేయడం ప్రారంభిస్తాయి. రక్తంలో చక్కెర ఎక్కువగా ఉంటే, మూత్రంలో ఎక్కువ చక్కెర విడుదల అవుతుంది. మధుమేహ వ్యాధిగ్రస్తుల కిడ్నీలు త్వరగా పాడవడానికి ఇదే కారణం.

# వెజిటెబుల్ పొంగల్ ఇలా చేయండి



ప్రతి రోజు ఉదయం ఆరోగ్యకరమైన అల్పాహారం తీసుకోండం చాలా ఇంపార్టెంట్. ఉదయాన్నే హెల్దీ బ్రేక్ ఫాస్ట్ తినడం వల్ల రోజంతా యాక్టీవ్ గా, ఉత్సాహంగా ఉండొచ్చు. అంతే కాకుండా మంచి శక్తి కూడా లభిస్తుంది. ఉదయాన్నే ఆరోగ్యకరమైన బ్రేక్ ఫాస్ట్ చేస్తే.. మనం కూడా ఆరోగ్యంగా ఉండొచ్చు. ఆరోగ్యకరమైన టిఫిన్స్ లో వెజిటేబుల్ పొంగల్ కూడా ఒకటి. వారంలో నార్మల్ పొంగల్ తింటే ఎంతో ఫిట్ గా, హెల్దీగా ఉండొచ్చు. ఈ పొంగల్‌కి వెజిటేబుల్స్ యాడ్ చేయడం వల్ల మరిన్ని బెనిఫిట్స్ ఉన్నాయి. ఇది చేసుకోవడం కూడా చాలా సింపుల్, కూరగాయలన్నీ కట్ చేసి కుక్కర్ లో ఉడికించు కోవచ్చు. దీంతో శరీరానికి మంచి పోషకాలు అందుతాయి. మరి ఈ వెజిటేబుల్ పొంగల్ తయారు చేయు విధానం కావాల్సిన పదార్థాలేంటో ఇప్పుడు తెలుసుకుందాం.

**వెజిటేబుల్ పొంగల్ కి కావాల్సిన పదార్థాలు:** బియ్యం, పెసర పప్పు, ఎర్ర కంది పప్పు, ఉల్లిపాయ, క్యారెట్, బీన్స్, బంగాళ దుంప, టమాటాలు, కొత్తిమీర, కరివేపాకు, మిరియాలు, మిరియాల పొడి, ఉప్పు, నెయ్యి లేదా నూనె, అల్లం తరుగు.

**తయారీ విధానం:** ముందుగా బియ్యాన్ని, పెసర పప్పు, ఎర్ర కంది పప్పును శుభ్రంగా కడిగి.. పక్కకు పెట్టుకోవాలి. తర్వాత ఒక కుక్కర్ శుభ్రంగా కడిగి తీసుకోవాలి. ఇందులో నెయ్యి లేదా నూనె వేసుకోవాలి. నెయ్యి అయితే రుచి బాగా వస్తుంది. నెయ్యి వేడెక్కాక ముందు అల్లం తరుగు, కరివేపాకు వేసుకుని వేయించుకోవాలి. ఆ నెక్ట్స్ కూరగాయల ముక్కలను అన్నీ వేసుకుని వేయించు కోవాలి. ఇవి కాసేపు వేగాక టమాటా ముక్కలు వేసుకుని మెత్తగా అయ్యేంత వరకు ఫ్రై చేసుకోవాలి. ఈ సమయంలో మిరియాల పొడి, ఉప్పు వేసి కలుపుకోవాలి. ఆ తర్వాత నాన బెట్టిన బియ్యం, పప్పులు మాత్రమే వేసుకుని కలుపుకోవాలి. ఇవి కాసేపు వేగాక తగినన్ని నీళ్లు, కొన్ని మిరియాలు వేసుకోవాలి.

ఆ తర్వాత నాలుగు విజిల్స్ వచ్చేంత వరకు ఉడికించి స్టవ్ ఆఫ్ చేసుకోవాలి. ఆవిరి పోయేంత వరకూ పక్కకు పెట్టుకోవాలి. విజిల్ తీసాక నెయ్యి, కొత్తి మీర వేసుకోవాలి. అంతే ఎంతో టేస్టీ అండ్ హెల్దీ వెజిటేబుల్ పొంగల్ సిద్ధం. ఈ పొంగల్ ని చట్నీ లేదా సాంబార్ తో తిన్నా లేదా ఉత్తిదే తిన్నా చాలా బావుంటుంది. మరింకెందుకు లేట్ మీరు కూడా ఒకసారి ట్రై చేయండి. ఈజీగా చేసుకోవచ్చు. ఇందులో పప్పులు, వెజిటేబుల్స్ కూడా ఉంటాయి కాబట్టి ఆరోగ్యానికి చాలా మంచిది. ఈ పొంగల్ లో పైన చెప్పినవే కాకుండా మీకు నచ్చిన వెజిటెబుల్స్ కూడా యాడ్ చేసుకోవచ్చు.

# హై బ్లడ్ ప్రెషర్ ఉన్నవారు తినకూడని ఆహార పదార్థాలు




హై బ్లడ్ ప్రెషర్ సమస్యతో బాధపడే వారు తినే ఆహారపు అలవాట్లపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి. ఎందుకంటే వారు ఏ ఆహారం తీసుకున్న దాని ప్రభావం రక్తపోటుపై పడుతుంది. హైపర్ టెన్షన్ సమస్యతో బాధ పడే వారు బీపీని నియంత్రణలో ఉంచుకోవడం ఎంతో అవసరం. నిరంతరం హై బ్లడ్ ప్రెషర్ సమస్య ఉన్నవారు హార్ట్ స్ట్రోక్ మరియు గుండె పోటు ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉంది. అధిక రక్తపోటుని పెంచే కొన్ని ఆహారాలు పదార్థాలు ఉన్నాయి.. వీటిని తినటం వలన రక్తపోటు పెరుగుతుంది. కావున వీటికి దూరంగా ఉండటం చాలా మంచిది.

**చక్కెర:** పంచదారతో చేసే పదార్థాలను తినడం వల్ల బ్లడ్ షుగర్ తో పాటు రక్తపోటు కూడా పెరుగుతుంది. ఎందుకంటే చక్కెరని పదార్థాలను తినడం వలన బరువు పెరుగుతారు. బరువు కనుక పెరిగితే దీంతో పాటు అనేక వ్యాధులకు గురయ్యే ప్రమాదం కూడా పెరుగుతుంది. కావున అధిక రక్తపోటు సమస్య కలవారు చక్కెరను నియమిత పరిమాణంలో తినడం మంచిది.

**ఉప్పు:** అధిక రక్తపోటు మరియు గుండె జబ్బులు గురవటానికి కారణం ఎక్కువగా ఉప్పు తీసుకోవటం. హై బ్లడ్ ప్రెషర్ ఉన్నవారిని ఉప్పు తక్కువగా తినమని వైద్యులు సలహా ఇస్తుంటారు. అధిక రక్తపోటు సమస్యతో బాధపడేవారు ఉప్పుని ఎక్కువగా తినడం ఆరోగ్యానికి చాలా ప్రమాదకరం. కావున హై బీపీ కలవారు ఇంట్లో ఉప్పు తక్కువగా వేసి చేసిన ఆహారాన్ని తినడం మంచిది. పిజ్జా,బర్గర్ మొదలైన ఆహారాలకి దూరంగా ఉండడం చాలా మంచిది.

**మాంసం:** ప్రాసెస్ చేసిన మాంసాన్ని తినడం వల్ల కూడా రక్తపోటు పెరుగుతుంది. కావున, దీనికి పూర్తిగా దూరంగా ఉండడం మంచిది. అంతేకాకుండా శాండ్‌విచ్‌లు,పచ్చళ్ళు మరియు మాంసం వంటి ఉప్పు ఎక్కువగా ఉండే వాటిని హై బ్లడ్ ప్రెషర్ ఉన్నవారు ఆహారంలో చేర్చకూడదు. ఈ విధంగా చేయడం వల్ల రక్తపోటుని నియంత్రించవచ్చు.

# బియ్యం రవ్వను ఇంట్లోనే ఈజీగా చేసుకోవచ్చు!



భారతీయులు తినే అల్పాహారంలో ఇడ్లీలు అనేవి కామన్. ఈజీగా, ఫాస్ట్ గా టిఫిన్ అవ్వాలంటే అందరూ ఇడ్లీనే చేస్తారు. ఇడ్లీని తయారు చేసుకోవడానికి ముఖ్యమైన పదార్థాలు రెండు ఒకటి మినపప్పు, రెండోది ఇడ్లీ రవ్వ. చాలా మంది ఇడ్లీ రవ్వను బయట నుంచి కొని తీసుకొస్తారు. ఇప్పుడు దీని రేటు కూడా పెరిగిపోయింది. అలా కాకుండా మనం ఇంట్లోనే ఇడ్లీ రవ్వను కూడా తయారు చేసుకోవచ్చన్న విషయం చాలా మందికి తెలీదు. ఈ రవ్వతో కూడా ఇడ్లీలు సాఫ్ట్ గా, టేస్టీగా వస్తాయి. దీంతో డబ్బు కూడా ఆదా అవుతుంది. మరి ఇడ్లీ రవ్వను ఇంట్లోనే ఎలా రెడీ చేసుకోవచ్చో ఇప్పుడు తెలుసుకుందాం.

**ఇడ్లీ రవ్వ తయారు చేయు విధానం:** ముందు బియ్యాన్ని ఓ అరకిలో తీసుకుని శుభ్రంగా కడగాలి. ఆ తర్వాత బియ్యం మునిగేంత వరకూ నీళ్లు పోసి పక్కకు పెట్టుకోవాలి. ఇప్పుడు గిన్నెలో నీటిని తీసుకుని హీట్ చేసుకోవాలి. నీళ్లు మరిగిన తర్వాత బియ్యం వేసి ఒకసారి కలపాలి. ఆ తర్వాత బియ్యాన్ని ఒక నిమిషం పాటు అలానే ఉంచి.. స్టవ్ ఆఫ్ చేసుకోవాలి. నెక్ట్స్ బియ్యాన్ని వడకట్టి.. నీళ్లు పోసి పక్కకు పెట్టుకోవాలి. ఓ రెండు రోజుల పాటు దీన్ని ఎండలో ఆరబెడుతూ ఉండాలి. ఇలా తయారు చేసుకున్న బియ్యాన్ని తక్కువ మోతాదులో వేసి రవ్వలాగా మిక్సీ పట్టుకోవాలి. ఇప్పుడు ఈ రవ్వను జల్లించుకోవాలి.

జల్లించడం వల్ల రవ్వ, పిండి వేరుగా అవుతాయి. ఇలా వచ్చిన రవ్వను డబ్బాలో వేసుకుని స్టోర్ చేసుకోవడమే. ఇలా స్టోర్ చేసుకున్న రవ్వలో.. రెండు, మూడు లవంగాలను ఉంచితే పురుగు పట్టకుండా ఉంటుంది. అంతే ఎంతో సింపుల్ గా బియ్యం రవ్వను.. ఇంట్లోనే తయారు చేసుకోవచ్చు. ఇక మిగిలిన బియ్యం పిండితో పిండి వంటలు చేసుకోవచ్చు. ఎక్కువ మొత్తంలో చేసుకోవాలంటే మాత్రం పిండి గిర్నీకి ఇవ్వొచ్చు. ఇలా ఒక్కసారి ట్రై చేస్తే.. మీకే తేడా తెలుస్తుంది. పైగా ఇంట్లోనే చేస్తాం కాబట్టి శుభ్రంగా ఉంటుంది. ఇంకెందుకు లేట్ ఒక్క సారి మీరు కూడా ట్రై చేయండి.

# కాఫీ ఫేస్ స్క్రబ్ ఎప్పుడైనా ట్రై చేశారా?



కప్పు కాఫీ తాగందే చాలా మందికి రోజు ప్రారంభం అవ్వదు. ఉదయానే ఓ కప్పు ఘుమ ఘుమలాడే కాఫీ తాగితే రోజంతా ఎంతో ఉల్లాసంగా అనిపిస్తుంది. ఆఫీసులో పని ఒత్తిడి కారణంగా అలసిపోయినట్లు అనిపిస్తే.. కాఫీ చుక్కలు గొంతును తడిపితే అలసట మొత్తం పరారవుతుంది. తక్షణం రిఫ్రెష్‌గా ఉంచుతుంది. అయితే కాఫీ చర్మంపై కూడా ఇదే విధమైన తాజా అనుభూతిని కలిగిస్తుందని సౌందర్య నిపుణులు అంటున్నారు. కాఫీలో కెఫీన్ సమ్మేళనం ఉంటుంది. కాఫీలోని కెఫిన్, యాంటీ ఆక్సిడెంట్లు డల్ స్కిన్‌కి తాజాదనాన్ని తీసుకురావడంలో ఉపయోగ పడతాయి.

**ఎక్స్‌ఫోలియేటర్** : కాఫీ పౌడర్ చర్మంపై సహజమైన ఎక్స్‌ఫోలియేటర్‌గా పనిచేస్తుంది. కాఫీ పౌడర్‌లో కొబ్బరి నూనె లేదా పెరుగు కలిపి ముఖంతోపాటు ఇతర శరీర భాగాలను స్క్రబ్ చేయవచ్చు. అలాగే కాఫీ పొడిలో ఆలివ్ ఆయిల్ కూడా కలిపి స్క్రబ్ తయారు చేసుకోవచ్చు. ఇది మృతకణాలను తొలగించి చర్మాన్ని మృదువుగా, తాజాగా మార్చుతుంది. అయితే చర్మం దీనిని మరీ గట్టిగా రుద్దకూడదు.

**హెయిర్ మాస్క్** : కాఫీ చర్మంతోపాటు జుట్టు స్థితిస్థాపకతను పెంచడంలోనూ సహాయపడుతుంది. ఒక కప్పు బ్లాక్ కాఫీ వేడి చేసి చల్లబరచుకోవాలి. షాంపూతో తలస్నానం చేసిన తర్వాత ఈ బ్లాక్ కాఫీని జుట్టు మీద పోసుకోవాలి. ఇలా చేయడం వల్ల కాఫీలోని పోషకాలు జుట్టును ఆరోగ్యం ఉండేలా చేస్తుంది. ఇది పొడి జుట్టు సమస్యను కూడా తొలగిస్తుంది.

**ఐ మాస్క్** : కళ్ల కింద వాపును తగ్గించడంలో కాఫీ సహాయపడుతుంది. కాస్త కాఫీ పౌడర్‌లో పెరుగు లేదా తేనె మిక్స్ చేసి కళ్ల కింద అప్లై చేయాలి. 10-15 నిమిషాలు అలాగే ఉంచి, ఆ తర్వాత సాధారణ నీళ్లతో శుభ్రం చేసుకోవాలి.

**లిప్ స్క్రబ్** : కాఫీ పెదాల సంరక్షణకు కూడ ఉపయోగించవచ్చు. కాఫీతో ఎక్స్‌ఫోలియేట్ చేయడం వల్ల పెదవులు మృదువుగా మారుతాయి. అలాగే పెదవులకు గులాబీ రంగు సంతరించుకుని, శాశ్వతంగా అలాగే ఉంటుంది. తేనె లేదా కొబ్బరి నూనెతో కాఫీ మిక్స్ చేసి పెదవులపై తేలికగా రుద్దుకోవాలి. ఈ స్క్రబ్ మీ పెదాలను మృదువుగా చేసి, పెదవులపై మృత కణాలను తొలగిస్తుంది.

**ఫేస్ మాస్క్** : పార్లర్‌కి వెళ్లడం ద్వారా కాకుండా ఇంట్లోనే కాఫీ ద్వారా సహజంగా ముఖానికి కాంతిని తీసుకురావచ్చు. కాఫీ పొడిలో పుల్లటి పెరుగు, నిమ్మరసం మిక్స్ చేసి చర్మానికి అప్లై చేయాలి. ఈ యాంటీ ఆక్సిడెంట్ రిచ్ ఫేస్ ప్యాక్ చర్మాన్ని డ్యామేజ్ కాకుండా కాపాడుతుంది. అలాగే పుల్లని పెరుగు చర్మాన్ని తేమగా మారుస్తుంది.

**ఫుట్ స్క్రబ్** : కాఫీ పౌడర్‌లో ఎప్సమ్ సాల్ట్, ఆలివ్ ఆయిల్ కలుపుకుని ఫుట్ స్క్రబ్ తయారు చేసుకోవచ్చు. ఈ స్క్రబ్‌ని పాదాలకు రుద్దడం వల్ల పాదాలపై ఉన్న మరకలన్నీ తొలగిపోతాయి.

# తొక్కలను ఏం చేస్తున్నారు?



మనం రోజు తిని పారేసే పండ్ల తొక్కలతో కూడా అందానికి మెరుగులద్దవచ్చు. బ్యూటీ పార్లర్‌కి వెళ్లకుండానే, రూపాయి కూడా ఖర్చు చేయకుం డానే మెరిచే చర్మాన్ని సొంతం చేసుకోవచ్చు. చర్మకాంతి పెరగాలంటే ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలి. విటమిన్ సి, విటమిన్ ఇ, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండే పండ్లను ప్రతిరోజూ తినాలి. నిమ్మకాయలు, బాదంపప్పులు మొదలైన పండ్లను తినడం వల్ల చర్మ సౌందర్యాన్ని లోపలి నుంచి పెంచుతాయి.

అయితే ఆరోగ్యానికి మేలు చేసే పోషకాలు పండ్లలోనేకాకుండా పండ్ల తొక్కల్లో కూడా ఉంటాయి. నారింజలో విటమిన్ సీ పుష్కలంగా ఉంటుంది. దీనిలో సహజ నూనెలు ఉంటాయి. ఆరెంజ్ తొక్క మొటిమలను, మచ్చలను తొలగించడంలో ప్రభావవంతంగా పనిచేస్తుంది. కొల్లాజెన్ ఏర్పడటానికి కూడా సహాయపడుతుంది. నారింజ తొక్కను ఎండబెట్టి మెత్తని పొడిలా చేసుకుని పెరుగుతో కలిపి ముఖానికి ఫేస్ ప్యాక్‌లా వాడుకోవచ్చు.

ఆ సీజన్‌లో నిమ్మకాయలు అధికంగా దొరుకుతాయి. నిమ్మలో సిట్రిక్ యాసిడ్ ఉంటుంది. ఇది చర్మానికి సహజమైన మెరుపును తెస్తుంది. అదనపు నూనెను గ్రహించడంలో నిమ్మ సహాయపడుతుంది. నిమ్మ తొక్కలను ఎండబెట్టి పొడి చేసి తేనెతో కలిపి చర్మానికి రాసుకుంటే మంచి ఫలితం ఉంటుంది. అరటి తొక్కలో విటమిన్ ఎ, బి, సి అధికంగా ఉంటాయి. ఇవి చర్మం సహజ స్థితిస్థాపకతను పెంచడంలో సహాయపడతాయి. అరటిపండు తొక్కను చర్మంపై రుద్దడం వల్ల చర్మానికి తేమ అందడంతో పాటు మచ్చలు తొలగిపోతాయి. అరటిపండు తొక్కను ముఖానికి నేరుగా రుద్దవచ్చు

పండిన బొప్పాయిని ముఖానికి అప్లై చేయడం వల్ల చర్మంపై మొటిమలు దూరం అవుతాయి. బొప్పాయి తొక్కలో విటమిన్లు కూడా పుష్కలంగా ఉంటాయి. ఇవి చర్మాన్ని యవ్వనంగా ఉంచుతాయి. బొప్పాయి తొక్కను నేరుగా ముఖంపై 5-10 నిమిషాల పాటు రుద్దండి. ఇది చర్మంపై మృతకణాలను తొలగించి, చర్మ రంధ్రాలు తెరచుకునేలా చేస్తుంది.

కివీ పండు తొక్కలను మిక్సీలో వేసి మెత్తని పేస్టులా తయారు చేసుకోవాలి. అందులో పెరుగు మిక్స్ చేసి చర్మానికి అప్లై చేసుకోవాలి. 15 నిమిషాల పాటు అలాగే ఉంచి కడిగేస్తే మెరిసే చర్మం మీ సొంతం అవుతుంది.

# షుగర్ ఉన్నవారు రాత్రుళ్ళు అన్నం తినొచ్చా..

షుగర్ ఉన్నవారు రాత్రుళ్ళు అన్నం తినొచ్చా..

షుగర్ ఒక్కసారి వచ్చిందంటే జాగ్రత్తగా ఉండాల్సిందే. లేదంటే మన బాడీలోకి మనమే రోగాలని ఆహ్వానించినట్లు. షుగర్ వచ్చినవారు ఫుడ్ విషయంలో జాగ్రత్తగా ఉండాలి. మరీ ముఖ్యంగా రాత్రి భోజనం తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు పెరుగుతాయి. కాబట్టి, అన్నం తీసుకోకపోవడం మంచిది.

అన్నం తింటే..

రోజూ అన్నంతింటే షుగర్ పెరిగే అవకాశం ఉంది. బియ్యంలో కేలరీలు ఎక్కువగా ఉంటాయి. అన్నం ఎక్కుగా తింటే రక్తంలో చక్కెర స్థాయిలు పెరుగుతాయి. ఇప్పటికే షుగర్ ఉంటే వైట్‌రైస్ వద్దు. వైట్ రైస్‌తో పోలిస్తే మన ఆరోగ్యానికి బ్రౌన్‌రైస్ మంచిది.

**ఎందుకు వద్దు..** టైప్ 2 షుగర్ ఉన్నవారికి శరీరం ఇన్సులిన్ నిరోధకతని కలిగి ఉంటుంది. రక్తంలో చక్కెర పెరుగుదలని సరిగ్గా భర్తీ చేయడానికి తగినంతగా ఉత్పత్తి చేయకపోవచ్చు. కాబట్టి.. రోజంతా కార్బోహైడ్రేట్స్ తినొచ్చు. రాత్రుళ్ళు మాత్రం వైట్‌రైస్ బదులు బ్రౌన్‌రైస్, క్వినోవా, ఫైబర్ ఎక్కువగా ఉండే ఫుడ్ తీసుకోవాలి. ఎందుకంటే..






**ఎక్కువగా గ్లైసెమిక్ ఇండెక్స్..** తెల్లబియ్యంలో గ్లైసెమిక్ ఇండెక్స్ ఎక్కువగా ఉంటుంది. అంటే త్వరగా జీర్ణమై రక్తంలో చక్కెర స్థాయిలను త్వరగా పెంచుతుంది. రాత్రిపూట జీవక్రియని మందగిస్తుంది. కాబట్టి, ఎక్కువగా %+×% ఫుడ్స్ తినడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు పెరుగుతాయి.

**బరువు పెరగడం..** బరువు పెరగడం అనేది మీరు ప్రతిరోజూ తినే ఆహారం, మీ శరీరంలోని సరైన జీవక్రియ, శోషణ, మీ జీవితంలో ఒత్తిడి స్థాయిలపై ఆధారపడి ఉంటుంది. తెల్లబియ్యంలో కార్బోహైడ్రేట్ కంటెంట్ ఎక్కువగా ఉంటుంది. బియ్యంలో అధిక కేలరీలు, కార్బోహైడ్రేట్స్ కారణంగా, బరువు పెరుగుతుంది. డయాబెటిక్ ఉన్నవారికి బరువు పెరగడం హానికరం.

**జీర్ణ సమస్యలు..** బియ్యంలో ఫైబర్ ఉండదు. కానీ, అధిక చక్కెర స్థాయిల కారణంగా జీర్ణవ్యవస్థపై చెడు ప్రభావం చూపుతుంది. షుగర్ ఎక్కువగా ఉంటే కాలేయం దెబ్బతింటుంది. కాబట్టి, రాత్రుళ్ళు వైట్ రైస్ బదులు, సలాడ్స్, బ్రౌన్‌రైస్, క్వినోవా వంటివి తినడం మంచిది.

## శ్రీ క్షేత్రంలో విద్యాలక్ష్మి అమ్మవారికి పంచామృత అభిషేకాలు



విజయనగరం, (విశాఖ సమాచారమ్): ప్రముఖ భారతీయ తత్వ దర్శన కేంద్రం శ్రీ క్షేత్రంలో కొలువై ఉన్న అష్టలక్ష్మి సమేత ఐశ్వర్య వెంకటేశ్వర స్వామి దేవాలయంలో విద్యాలక్ష్మి అమ్మ వారికి పంచామృతాభిషేకాలు గావించారు. శుక్రవారం ఉదయం దేవాలయం అర్చకులు చామర్తి రమేష్ ఆచార్యులు, చామర్తి శ్రీనివాస రమేష్ ఆచార్యులు సంయుక్తంగా వేదమంత్రాల నడుమ విద్యాలక్ష్మి అమ్మవారికి పంచామృతభిషేకాలు, అర్చన, ప్రత్యేక పూజలు చేశారు. ఈ ఉత్సవంలో దేవాలయం ధర్మకర్తలు దుర్గా బాలాజీ, ఉమాదేవి దంపతులు, నీరజ , భక్తులు పాల్గొన్నారు.

## సాలాపు వాని పాలెం సచివాలయం సిబ్బందితో కార్పొరేటర్ చిన్న తల్లి సమీక్ష



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** 84వ వార్డు కార్పొరేటర్ మాదంశెట్టి చినతల్లి నీలాబాబు సచివాలయాన్ని తెలుగుదేశం పార్టీ వార్డు ఇంచార్జ్ మాదంశెట్టి నీలబాబు సందర్శించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ చిన్న తల్లి మాట్లాడుతూ గత 5 సంవత్సరాలలో పరిపాలన తీరువేరని ఇప్పుడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని, సచివాలయం కు వచ్చే వారి సమస్య తెలుసుకొని,వారు చేయవలసిన పని ఉంటే వివరించాలని, వారు చెప్పిన సమస్యను పారదర్శకంగా చేయాలని, వచ్చిన వారిపై దురుసుగా ప్రవర్తిస్తే క్రమశిక్షణ చర్యలు ఉంటాయని, పనితీరు మెరుగుపరుచుకొని బాగా పని చేసిన వారు పట్ల ఉన్నత అధికారులకు సిఫార్సు చేయడం జరుగుతుందని, ఉద్యోగం పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సమావేశంలో చిన్నతల్లి అన్నారు.

## నాగ జగదీష్‌ను సత్కరించిన నాయి బ్రాహ్మణ సంక్షేమ సంఘం సభ్యులు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** తెలుగుదేశం పార్టీ పార్లమెంటు కార్యాలయంలో మాజీ శాసనమండలి సభ్యులు రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మాజీ జిల్లా అధ్యక్షులు బుద్ధ నాగ జగదీశ్వరరావు ను శుక్రవారం నాయి బ్రాహ్మణ సంక్షేమ సంఘ సభ్యులు కలుసుకొని నాగ జగదీష్ ను పూలమాల వేసిశాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా గవరపాలెం నాయి బ్రాహ్మణ సంక్షేమ సంఘం నాయకులు ద్రాక్షారపు వెంకటరమణ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో 83 నుండి ఒక కార్యకర్తగా ప్రవేశించి అంచెలంచెలుగా నాయకుడిగా ఎదిగి కార్యకర్తలకు అండగా ఉంటూ రాష్ట్ర పార్టీ ఆదేశాలను పాటిస్తూ వైసీపీ ప్రభుత్వం పై పోరాటం చేసిన శాసనమండలి సభ్యులుగా, తరువాత జిల్లా అధ్యక్షులుగా జగన్ రెడ్డి ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ప్రజల వద్దకు తీసుకువెళ్లి చైతన్యపరిచి, నాయకులను కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ ఇటీవల జరిగిన ఎన్నికల్లో అనకాపల్లి జిల్లాలో అన్ని సీట్లను కూటమి అభ్యర్థులు గెలుపుకు తన వంతు కృషి చేశారన్నారు. బిజెపి పార్లమెంటు సీటు కూడా గెలిచామని, ఈ విజయానికి నాగ జగదీష్ సంపూర్ణ సహాయ సహకారాలు అందించారని అతను సేవలకు గుర్తుగా మా సంక్షేమ సంఘ సభ్యులు అందరూ నాగ జగదీష్ ను సత్కరించే అవకాశం వచ్చిందని వెంకటరమణ అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు ద్రాక్షరపు జగన్ కొండమంచలి శీను ద్రాక్షరపు పరదేశి రాయవరపు రామారావు రాయవరపు నర్సింగరావు పసుపులేటి ఈశ్వరరావు రాయవరపు చిట్టిబాబు తదితరులు పాల్గొని అభినందనలు తెలియజేశారు.

## కాణిపాకం వినాయకుడి మొక్కులు తీర్చుకున్న సుందరపు



**యలమంచిలి, (విశాఖ సమాచారమ్):** కాణిపాకం వరసిద్ధి వినాయక స్వామివారిని గురువారం అనకాపల్లి జిల్లా ఎలమంచిలి నియోజకవర్గ జనసేన పార్టీ ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. వేద పండితులు వేదాశీర్వచనం చేసారు. ఆలయ అధికారులు స్వాగతం పలికి దర్శనం చేయించారు. జనసేన నాయకులు రాజ్ కుమార్, జనసేన పార్టీ సీనియర్ నాయకులు పూల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు సారధ్యంలో రాష్ట్రంలో నిజమైన ప్రజా ప్రభుత్వం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** చంద్రబాబు సారథ్యంలో రాష్ట్రంలో నిజమైన ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని మాజీ మంత్రివర్యులు దాడి వీరభద్ర గారు అన్నారు. శుక్రవారం లక్ష్మీనారాయణ నగర్ లోని తన కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రజల ఆస్తులను రాష్ట్రవ్యాప్తంగా కబ్జా చేయాలనే దురుద్దేశంతో జగన్ ప్రవేశపెట్టిన భూ యాజమాన్య చట్టాన్ని చంద్రబాబు రద్దు చేశారన్నారు. రాష్ట్రంలో ఉన్న తమ ఆస్తులను జగన్ కబ్జా చేస్తాడనే భయంతో రాష్ట్ర ప్రజలే కాకుండా ఇతర దేశాల్లో ఉన్న తెలుగువారు కూడా తమ సొంత ఖర్చులతో వచ్చి జగన్ ను ఓడించడానికి ఓట్లు వేశారన్నారు. ఈ చట్టం ప్రకారం వైసీపీ నాయకులకు భూకబ్జాలను చేసే అధికారం ఇచ్చి సివిల్ కోర్టులకు కూడా అధికారాలు తొలగించారన్నారు. ప్రపంచం మొత్తం మీద కోర్టులకు అధికారాలను తొలగించిన ఏకైక నాయకుడు జగన్ అని అన్నారు. చంద్రబాబు అన్నట్టుగా ముఖ్యమంత్రి ఎలా ఉండకూడదో జగన్ ప్రజలకు నేర్పాడని అన్నారు. ప్రజల పేదరికాన్ని గుర్తించి మూడు వేల రూపాయల పెన్షన్ను నాలుగువేలకు పెంచుతూ దీనికి ఎన్టీఆర్ భరోసా అనే పేరును కూడా పెట్టడం జరిగిందన్నారు. గత శాసనసభ ఎన్నికలకు ముందు మెగా డీఎస్సీ ని పెడతామని హామీ ఇచ్చిన జగన్ డీఎస్సీ పెట్టలేదు సరి కదా సుమారు పదివేల గ్రామస్థాయి ప్రాథమిక పాఠశాలలను నిర్దాక్షిణ్యంగా మూసివేసారన్నారు. దానివలన గ్రామీణ విద్యార్థులు నాలుగు కిలోమీటర్ల దూరంలో ఉన్న పాఠశాలకు వెళ్లలేక చదువు మానివేసి కూలీ పనులలో నిమగ్నమయ్యారన్నారు. చంద్రబాబు ఒకేసారి 16,347 ఉపాధ్యాయ ఉద్యోగాలను నియమించడానికి మెగా డీఎస్సీ ని ప్రకటించడం నిరుద్యోగులకు ఒక వరం అన్నారు. క్రమంగా పరిపాలన వ్యవహారాలను విభాగాలు శాఖల వారీగా సమీక్షించి గత ఐదు ఏళ్లలో జరిగిన అక్రమాలను భూకబ్జాలపై విచారణ జరిపించి సంబంధిత అధికారులపై చట్టపరమైన చర్యలను తీసుకుంటారని అన్నారు. ప్రమాణస్వీకారం చేసిన 24 గంటల లోపల జగన్ కు తనతో మిగిలిన ప్రజా ప్రతినిధులు జ్ఞాపకం వచ్చారన్నారు. శిశుపాలుడు తప్పులను లెక్కపెట్టినట్టు తెలుగుదేశం తప్పులను లెక్కపెట్టమని వారికి ఆదేశాలు ఇచ్చారన్నారు. జగన్ తప్పులను లెక్కపెట్టడం చేతకాక ఐదేళ్ల తప్పులకు పరిష్కారంగా జగన్ ను ప్రజలు ఓడించారన్నారు. అధికారంలో ఉన్నంతసేపు బ్రోకర్లను, డాక్టర్లను, కబ్జాదారులను ప్రోత్సహించి సుమారు 75% తన ప్రజా ప్రతినిధులను కలవడానికి గాని, మాట్లాడడానికి గాని నిరాకరించాలన్నారు. ధృతరాష్ట్రునికి కళ్ళు లేవు కానీ చెవులు ఉండేవని, కానీ కళ్ళు చెవులు కూడా జగన్ కి లేవన్నారు. ముఖ్యమంత్రి అంటే ఈ రాష్ట్రానికి, రాష్ట్ర ఆస్తులకు, ప్రజలకు చక్రవర్తిని అనే భావంతో ప్రజలకు నరకం చూపించినందుకు ప్రజలు గుణపాఠం చెప్పారని అన్నారు. ఆయన చేసిన అక్రమాలకు రాష్ట్ర ప్రజలకు క్షమాపణ చెప్పాలన్నారు. ఎమ్మెల్సీలతో శాసనమండలి సభ్యులతో శాసనమండలిలో తమకు మెజారిటీ ఉంది కాబట్టి ప్రభుత్వాన్ని నడవనీయకుండా అన్ని విధానాలను అడ్డుకోమని హిత బోధ చేశారన్నారు. ప్రధానంగా చంద్రబాబు రద్దు చేసిన భూ యాజమాన్య చట్టం శాసనసభ ఆమోదం పొందిన తరువాత శాసనమండలిలో వ్యతిరేకించమని కూడా ఆదేశాలు ఇచ్చారన్నారు. పదవి పోయినా తన విధానాలను మార్చుకోకుండా ఓడినా కూడా ప్రజలపై కక్ష సాధింపు చర్యలు తీసుకోవడానికి తన పార్టీకి ఆదేశాలు ఇవ్వడం దురదృష్టకరమని మాజీ మంత్రి వీరభద్ర రావు అన్నారు.

# పరవాడలో బస్ షెల్టర్ నిర్మించండి మహాప్రభు!



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి జిల్లా మేజర్ పంచాయతీ పరవాడ లో బస్ షెల్టర్ నిర్మించండి మహాప్రభు అంటూ ప్రయాణికులు, విద్యార్థులు అధికారులను, ప్రజా ప్రతినిధులను వేడుకుంటున్నారు. వచ్చేది వర్షాకాలం కావడంతో బస్సు కొరకు ఎదురు చూడాల్సి ఉంటే కనీసం. తల దాచుకునే నీడ లేక ప్రయాణికులు ఎన్ని ఇబ్బందులు పడాల్సి వస్తుందోనని ఆలోచనలో పడ్డారు. ప్రతిరోజు పరవాడ, చుట్టుపక్క గ్రామాల విద్యార్థులు, ప్రయాణికులు గాజువాక, విశాఖపట్నం వెళ్లేందుకు బస్సు కొరకు పరవాడ బస్ స్టాప్ కి వచ్చి బస్సు కొరకు గంటల కొలది వేచి చూడాల్సిందే. అయితే గతంలో ఇక్కడ ఆంజనేయస్వామి ఆలయం.లో బస్ షెల్టర్ ఉండటంవల్ల ఎటువంటి ఇబ్బంది లేదని కానీ నేడు ఆ ఆలయం పునర్నిర్మాణం కొరకు గ్రామ పెద్దలు తొలగించడంతో అది పూర్తయ్యేసరికి. సమయం పడుతుంది కాబట్టి ప్రజలు, ప్రయాణికుల యొక్క ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ఫార్మా పరిశ్రమ యాజమాన్యం సి ఎస్ ఆర్ నిధులు నుంచి పరవాడ గ్రామంలో బస్ షెల్టర్ నిర్మించాలని ప్రజలు కోరుకుంటున్నారు. దీనిపై ఎమ్మెల్యే, ప్రజా ప్రతినిధులు చొరవ చూపించి అందరికీ ఉపయోగపడే బస్సు షెల్టర్ నిర్మిస్తారని ప్రజల ఆకాంక్ష!

## భూగోళం మీద సమస్త జీవరాశినీ కాపాడవలసిన బాధ్యత మానవాళిదె

ప్రకృతి ఆధారిత పంటలు తిని ఆరోగ్యంగా జీవించండి
ఎకో వైజాగ్ ను జయప్రదం చేయండి
ప్రజ్ఞాన్ కుమార్, సెక్రటరీ, విశాఖ ఎన్జీఒ అసోసియేషన్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** భూగోళం మీద సమస్త జీవరాశినీ కాపాడవలసిన బాధ్యత మానవాళిదె అని విశాఖ ఎన్జీఒ అసోసియేషన్ సెక్రటరీ ప్రజ్ఞాన్ కుమార్, పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం ఉదయం జివిఎంసి వద్ద గల టంగుటూరి ప్రకాశం పంతులు విగ్రహం వద్ద కలిసి మాట్లాడారు. ఈమేరకు ఆయన పలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు ఇలా కలిసి మాట్లాడు కోవడం ఆనందదాయకం అన్నారు. పర్యావరణ మాసోత్సవం లో భాగంగా ప్రతి ఒక్కరూ "మన భూమి పరిరక్షణ మన బాధ్యత" అనె ఆలోచనతో పని చేయాలన్నా రు. ఈ సంవత్సరం పర్యావరణ పరిరక్షణ దినోత్సవం నేపథ్యం (థీమ్)- భూమి పునరుద్ధరణ, ఎడారీకరణ, కరువును తట్టుకునే శక్తిపై దృష్టి సారిస్తుందని ఐక్యరాజ్యసమితి పేర్కొందన్నారు. ఈ ఏడాది నినాదం "మా భూమి. మన భవిష్యత్తు. మేము, మా తరం భూమి పునరుద్ధరణ." అని వివరించారు. ఎకో వైజాగ్ ను విజయవంతం చేయాలని, ప్రకృతి ఆధారిత పంటలు పండించాలని, వాటి ఆహారంగా తీసుకోవాలని కోరారు.

బాల వికాస ఫౌండేషన్ వ్యవస్థాపకులు నరవ ప్రకాష్ రావు మాట్లాడుతూ ప్రతి ఏటా నిర్వహించబడుతున్న పర్యావరణ పరిరక్షణ దినోత్సవం ఐక్యరాజ్యసమితి సుస్థిరమైన అభివృద్ధి లక్ష్యాల (సస్టైనబుల్ డెవలప్‌మెంట్ గోల్స్) యొక్క పర్యావరణ కోణాల మీద పురోగతిని ప్రోత్సహించడానికి ఒక ముఖ్యమైన వేదికగా పనిచేస్తుందని పేర్కొన్నారు. ఐక్యరాజ్యసమితి పర్యావరణ కార్యక్రమం (యుఎన్ఇపి) నేతృత్వంలో, ప్రతి సంవత్సరం 150 దేశాలు పాల్గొంటాయి. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రధాన సంస్థలు, ప్రభుత్వేతర సంస్థలు, సమూహాలు, ప్రభుత్వాలు, ప్రముఖులు పర్యావరణ పరిరక్షణ అంశాల కోసం "ప్రపంచ పర్యావరణ పరిరక్షణ దినోత్సవం" నిర్వహిస్తున్నారు అని వివరించారు.

ఈ సందర్భంగా స్వాంతన సంస్థ ప్రతినిధి యాని గ్రేస్ మాట్లాడుతూ పర్యావరణ హితంగా జీవించాలని, ప్రతి ఒక్కరూ 10 మొక్కలు నాటి పెంచండి అని కోరారు. తాము ఇందుకు పెద్ద ఎత్తున కృషి చేస్తున్నామన్నారు

ఈ కార్యక్రమంలో ఎన్జీవో సంస్థల ప్రతినిధులు స్నేహ, రాచెల్, జెవి రత్నం, నిమ్మకాయల భాస్కర్, దేవి ప్రసాద్ తదితరులు పాల్గొని మాట్లాడారు.

# ఆర్టీఐ చట్టంతో వినియోగదారుల సమస్యలు పరిష్కరించుకోవచ్చు




**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ఆర్టీఐ చట్టం సహాయంతో వినియోగదారుల హక్కులను పరిరక్షించుకోవచ్చు. సమస్యలు పరిష్కరించుకోవచ్చని ఆర్టీఐ చట్టం రిసోర్స్‌పర్సన్, రాష్ట్ర అవార్డుగ్రహీత కాండ్రేగుల వెంకటరమణ పేర్కొన్నారు. లయన్స్ క్లబ్ అనకాపల్లి శాఖ ఆధ్వర్యంలో చేబోలు రామమూర్తి మెమోరియల్ ల్కెన్స్ సర్వీస్ సెంటర్ హాలులో 'ఆర్టీఐ చట్టం-వినియోగం' అంశంపై జరిగిన సమావేశానికి ఆయన ముఖ్యఅతిధిగా హాజరై ప్రసంగించారు. ప్రశ్నించేతత్వం పెరిగిన కొద్దీ ప్రభుత్వ వ్యవస్థల్లో పారదర్శకత, జవాబుదారీతనం మరింత పెరుగుతుందని, అయితే ప్రశ్నించే హక్కు ఉంది కదా అని బాధ్యతలు విస్మరించకూడదని, ప్రశ్నపై అవగాహన, విషయ పరిజ్ఞానం చేయూతగా కదలాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ రికార్డులను పరిశీలించుకునే హక్కు ప్రతి పౌరునికి ఉందన్నారు. కోరుతున్న సమాచారాన్ని సూటిగా, స్పష్టంగా దరఖాస్తుదారులు కోరాలన్నారు. ఆర్టీఐ, వినియోగదారుల చట్టాలపై అవగాహన ఉన్నట్లైతే సమస్యలను ఎక్కడి కక్కడే పరిష్కరించుకోవచ్చన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచారాన్ని తెలుసుకునే హక్కు ప్రతి ఒక్కరికీ ఉందన్నారు. అవినీతి, అధికార దుర్వినియోగాన్ని ఆర్టీఐ చట్టంతో నిరోధించవచ్చని కాండ్రేగుల వెంకటరమణ అన్నారు. లయన్స్ క్లబ్ అధ్యక్షుడు వి.వెంకట రాజు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కార్యదర్శి బి.అప్పల రాజు, సభ్యులు దారా జగన్నాధరావు, ఎన్.ఎస్.ప్రకాష్‌గుప్త, పూసర్ల సుధీర్, బి.పద్మరాజు పాల్గొన్నారు. అనంతరం డాక్టర్ జి.సుబ్రం మెమోరియల్ ట్రస్టు నుంచి లయన్స్ క్లబ్ తరుపున కాండ్రేగుల వెంకటరమణ పేద విద్యార్థికి ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

# నిస్సహాయులకు అండ రెడ్ క్రాస్ సొసైటీ




**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** స్థానిక జార్జ్ క్లబ్ లో ప్రపంచ రక్త దాతల దినోత్సవం కార్యక్రమాన్ని అనకాపల్లి జిల్లా కోఆర్డినేట్ హెల్త్ సర్వీసెస్ ఎన్టీఆర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న డాక్టర్ రామ్మూర్తి మాట్లాడుతూ 1864లో జెనీవాలో జరిగిన 14 దేశాల సమావేశంలో జీన్ హనరీ డ్యూనెట్ అన్న సైంటిస్ట్ ప్రమాదాల బారిన పడిన నవారికి ప్రాణదానం చేయడమే ప్రధాన లక్ష్యంగా ఈ సంస్థను అందరి సమ్మతితో ప్రారంభించారు అని అన్నారు.రక్తదానం మరొకరికి ప్రాణ దానమని తెలిపారు. జార్జ్ క్లబ్ అధ్యక్షులు బి.ఎస్.ఏమ్ కే జోగినాయుడు, కార్యదర్శి బుద్ధ కాశి మాస్టర్ లు మాట్లాడుతూ ప్రపంచానికి ఏడు విధాలైన సేవలు అందించాలనిఉద్దేశంతోఈసంస్థప్రారంభమైందన్నారు. అలాంటి ఈ సంస్థ కార్యక్రమాన్ని క్లబ్ లో జరిపించడం ఆనందంగా ఉందన్నారు. రక్తదాతల దినోత్సవ సందర్భంగా ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. గతంలోనూ క్లబ్ లో అనేక వైద్య సేవ కార్యక్రమాలు చేసామని తెలిపారు. రెడ్ క్రాస్ సింబల్ స్విట్జర్లాండ్ జాతీయ జెండా నుండి తీసుకున్నారని అన్నారు.మానవతా , నిష్పక్షత, సేవా స్వతంత్రం విశ్వజననీత అనే అంశాల మార్గదర్శకంలో ఈ సేవలు ఉంటాయన్నారు.

ఈ కార్యక్రమంలో సుమారు 100 మంది పైగా తమ బ్లడ్ గ్రూపు పరీక్షలు చేయించుకున్నారు.

ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ అనకాపల్లి ఉపాధ్యక్షురాలు హిమజ, కోఆర్డినేటర్ యెన్. కోటేశ్వరరావు మెడికల్ ఆఫీసర్ సంగీత్, డాక్టర్ కనకదుర్గ, దాడి బుజ్జి (వైభవ్), విల్లూరి చంద్రశేఖర్, రెడ్ సొసైటీ లైఫ్ మెంబర్ పీల శ్రీనివాసరావు,భీమిసెట్టి ఆదిబాబు, మల్ల స్వామి, రాపేటి సీతారాం తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి సేవలు, వివరాలు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** శ్రీ అమ్మవారి దేవస్థానంలో ప్రతి శుక్రవారం శ్రీ అమ్మవారికి నిర్వహించబడు క్షీరాభిషేకం సేవలో భాగంగా శుక్రవారం ఉ.. 8.00 లకు నిర్వహించుట జరిగింది. ఈ సేవలో 12 ఉభయదాతలు పాల్గొన్నారు ఈ ప్రత్యేక పూజ ప్రతీ శుక్రవారం నిర్వహించబడును పూజ రుసుము రూ. 500/-లు చెల్లించిన యెడల ఈ పూజకు దంపతులను లేక ఇద్దరిని అనుమతించబడును.

**ఆయుష్య హెూమం:-**

ఆయుష్య హెూమం పూజ ఉత్తరా నక్షత్రం (అమ్మవారి జన్మ నక్షత్రం) రోజైన నేటి ఉదయం: 8.00 గంటలకు నిర్వహించబడినది. ఈ హెూమం ప్రతి నెల ఉత్తరా నక్షత్రం రోజున ఉదయం: 8.00 గంటలకు నిర్వహించబడును. ఈ పూజ రుసుము రూ. 2516/-

ప్రత్యేక పూజలను పరోక్ష పద్ధతిలో చేసుకొనుటకు ఆసక్తి గల భక్తులు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కొత్తరోడ్, అకౌంట్ నెం.060810011006691, మరియు అన్నదానం విరాళములు కొరకు , అకౌంట్ నెం.060810011050085, IFSC కోడ్ UBIN 0806081లో చెల్లించవచ్చును. మరియు ఇతర వివరములకు 0891 2566514, 8985515989 నెంబర్లలో సంప్రదించవచ్చును. Online ద్వారా ట్రాన్స్ ఫర్ చేసినవారు మీ యొక్క ట్రాన్సాక్షన్ వివరములు, పూజ జరిపించవలసిన వారి పేరు, గోత్రనామాలు, పూర్తి చిరునామా, ఫోన్ నెంబరు. ఈ క్రింద వాట్సాప్ నెంబర్లు: 8985515989 మరియు మెయిల్ ID endow-eokanaka@gov.in ద్వారా పంపవచ్చును. లేదా aptemples.ap.gov.in వెబ్ సైట్ నందు బుక్ చేసుకొనగలరు.

ఈ కార్యక్రమములలో ఆలయ కార్యనిర్వహణాధికారి పి. శ్రీనివాసులు రెడ్డి, మరియు భక్తులు పాల్గొనుట జరిగినది.

# ఓటమి చెందిన జగన్ లో ఎటువంటి మార్పు రాలేదు

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జగన్ మోహన్ రెడ్డి కళ్ళు మూసుకొని నియంతలా అరాచక విధ్వంస పాలన చేయడంతో ఈ బిడ్డను సాగనంపాలని, రాష్ట్ర ప్రజలు నిర్ణయించి కూటమి అభ్యర్థులను అత్యధిక మెజారిటీలతో గెలిపించి ప్రజా తీర్పునిచ్చినప్పటికీ, జగన్ లో మార్పు రాలేదని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మాజీ శాసనమండలి సభ్యులు బుద్ధ నాగ జగదీశ్వరరావు విమర్శించారు.. శుక్రవారం అనకాపల్లి పార్లమెంట్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన తెలుగుదేశం పార్టీ సమావేశంలో నాగ జగదీష్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చి రెండు రోజుల అయినప్పటికీ, రాష్ట్రంలో వైసిపి కార్యకర్తలు నాయకులు దాడులు జరిగిపోతున్నాయని వైసీపీకి అన్యాయం జరిగిపోతుందని, గగ్గోలు పెట్టడం చూస్తుంటే ఇప్పటి నుండే ప్రభుత్వంపై బురద జల్లడానికి, గ్లోబుల్ ప్రచారాలు చెయ్యాలని, వైసిపి కార్యకర్తలను ఉసుగల్పుతున్నట్లుగా జగన్ రెడ్డి తీరు ఉందని నాగ జగదీష్



మండిపడ్డారు. తమకు 40 శాతం ప్రజలు ఓట్లు వేశారని భ్రమలు పడుతున్న జగన్ రెడ్డికి 57% ప్రజలు జగన్ రెడ్డికి జగన్ వ్యతిరేకంగా వేశారన్నది గుర్తుంచుకోవాలన్నారు. శాసన మండలి లో ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టాలని, శాసన మండల సభ్యులకు హితబోధ చేస్తున్నారని,కూటమి ప్రభుత్వం ఈ రాష్ట్రానికి జరిగిన అన్యాయాన్ని సరిదిద్దాలని, రాష్ట్ర అభివృద్ధి తో పాటు, నిరుద్యోగ నిర్మూలనకు ఎన్నికలకు ముందు 20 లక్షల ఉద్యోగాలు యువతకి కల్పిస్తామని తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి హామీ ఇచ్చిందని అందుకు అనుగుణంగానే ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు బాధ్యతలు తీసుకున్న వెంటనే మెగా డీఎస్సీకి తొలి సంతకం చేశారని 16 వేల 347 ఉద్యోగ పోస్టులకు జీవో విడుదల చేశారని తెలిపారు.మరో మూడు నెలల్లో యువతకు ఉద్యోగ అవకాశాలు వస్తాయని, మరో 50 వేల కోట్ల రూపాయలతో పెద్ద ప్రాజెక్టు కేంద్రం సహకారంతో రాష్ట్రానికి రాబోతుందని, దీనివల్ల వేల సంఖ్యలో ఉద్యోగాలు రాబోతున్నాయని యువనేత నారా లోకేష్ బాబు ఇప్పటికే కొన్ని దేశాలతో మాట్లాడి రాష్ట్రంలో పరిశ్రమలు పెట్టడానికి ముందుకు వచ్చారని అన్నారు. ఇచ్చిన హామీ ప్రకారం దశలవారీగా ఉద్యోగాలు కల్పించబడతాయని దానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని నాగ జగదీష్ అన్నారు. అలాగే ఎన్టీఆర్ భరోసా పేరుతో పెన్షన్ లబ్ధిదారులకు జూలై 1వ తేదీన 4000 పెంచుతూ సంతకం చేశారని, ప్రతి లబ్ధిదారు ఇంటి వద్దనే చెల్లిస్తారని, పేదవాడి ఆకలి తీర్చడానికి అన్నా క్యాంటీన్లు ప్రారంభం కాబోతున్నాయని, భూములను దోచుకోవడానికి వైసిపి ప్రవేశపెట్టిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేస్తూ ముఖ్యమంత్రి సంతకం చేశారన అన్నారు. సమావేశంలో నాయకులు కొట్ని రామకృష్ణ కుప్పిలి జగన్మోహన్ బోడి వెంకట్రావు గుడాల సత్యనారాయణ పొలిమేర నాయుడు మల్ల గణేష్ దొడ్డి జగదీష్ కర్రీ మల్లేశ్వరరావు దూలం ప్రసాదు శ్యామసుందర్ విల్లూరి రమణబాబు మల్ల రామకృష్ణ బుద్ధ భువనేశ్వరరావు బుద్ధ లక్ష్మి అప్పారావు దాడి వేణు కాంద్రేగుల రవీంద్ర సారిపల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ జర్నలిస్ట్స్ యూనియన్ ఫర్ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా

**విజయవాడ:** ఆంధ్రప్రదేశ్ జర్నలిస్ట్స్ యూనియన్ ఫర్ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా కోవిడ్ అనంతర పరిణామాల వలన కొత్త కార్యవర్గం ఎంపికలో ఆలస్యం జరిగింది. కారణంగా ఐదేళ్ల క్రితం ఎంపికైన కార్యవర్గం కాలం ముగియటం వలన యూనియన్ నిభందనాలు ప్రకారం సంక్రమించిన హక్కుతో గడువు ముగిసినప్పటికి ప్రస్తుతం నస్మా మాత్రంగా కొనసాగుతున్న నాతో సహా పూర్తి కమిటీ రద్దయింది అని తెలియ చేస్తున్నాను.

కొత్త కమిటీ ఎంపిక జరిగే వరకు యూనియన్ సీనియర్ న్యాయ సలహాదారు వై. నాగభూషణ రావు (మాజీ ప్రభుత్వ ప్లీడర్) యూనియన్ కన్వీనర్ గాను,కొత్తకమిటీ ఎన్నిక నిర్వాహకులుగా వ్యవహరిస్తారు. 38 సంవత్సరములుగా వున్న క్రమశిక్షణకు కట్టుబడియున్న ఏపీజేయు పేరును కొందరు ఉపయోగిస్తున్నట్లు మాదృష్టికి వచ్చింది. ప్రభుత్వ నిబంధనల మేరకు అనేక పేర్లు పెట్టుకునే వీలున్నప్పటికి అలా మా యూనియన్ పేరుని వినియోగించి దుర్వినియోగం చేస్తున్న వారిపై క్రిమినల్, మరియు న్యాయపరమైన చర్యలు తీసుకునేందుకు మా యూనియన్ లీగల్ టీమ్ సిద్దమవుతోందని కూడా ఇందుమూలంగా తెలియ చేస్తున్నాను.

## కేంద్ర మంత్రి వర్గం

ప్రధాని నరేంద్ర మోడీ

1.రాజ్‌నాథ్ సింగ్ (భాజపా)
✔ రక్షణ శాఖ
2.అమిత్ షా (భాజపా)
✔ హోంమంత్రిత్వ శాఖ
3.నితిన్ గడ్కరీ (భాజపా)
✔ రోడ్లు, రహదారులు
4.జగత్ ప్రకాశ్ నడ్డా (భాజపా)
✔ ఆరోగ్యశాఖ
5.శివరాజ్ సింగ్ చౌహాన్ (కొత్త) (భాజపా)
✔ వ్యవసాయం, రైతు సంక్షేమం
6.నిర్మలా సీతారామన్ (భాజపా)
✔ ఆర్థికశాఖ
7.సుబ్రహ్మణ్యం జైశంకర్ (భాజపా)
✔ విదేశీ వ్యవహారాలు
8.మనోహర్ లాల్ ఖట్టర్ (కొత్త) (భాజపా)
✔ విద్యుత్, గృహనిర్మాణశాఖ
9.హెచ్.డి. కుమారస్వామి (కొత్త) (జేడీఎస్)
✔ భారీ పరిశ్రమలు, ఉక్కు
10. పీయూష్ వేద్ ప్రకాశ్ గోయల్ (భాజపా)
✔ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్
11. ధర్మేంద్ర ప్రధాన్ (భాజపా)
✔ విద్యాశాఖ
12.జీతన్ రామ్ మాంఝి (కొత్త) (హెచ్ఎఎం)
✔ సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు
13.రాజీవ్ రంజన్ (లలన్)సింగ్ (కొత్త) (జేడీయూ)
✔ పంచాయతీరాజ్‌బీ మత్స్య, పశుసంవర్ధక, డెయిరీ
14.సర్బానంద్ సోనోవాల్ (భాజపా)
✔ షిప్పింగ్, పోర్టులు
15.వీరేంద్ర కుమార్ (భాజపా)
✔ సామాజిక న్యాయం, సాధికారత
16.కింజరాపు రామ్మోహన్ నాయుడు (కొత్త) (తెదేపా)
✔ పౌర విమానయాన శాఖ
17.ప్రహ్లాద్ వెంకటేష్ జోషి (భాజపా)
✔ వినియోగదారుల వ్యవహారాలు ఆహార, ప్రజాపంపిణీ నూతన, పునరుత్పాదక ఇందనం
18.జుయెల్ ఓరం (కొత్త) (భాజపా)
✔ గిరిజన వ్యవహారాలు
19.గిరిరాజ్ సింగ్ (భాజపా)
✔ జౌళి పరిశ్రమ
20.అశ్వినీ వైష్ణవ్ (భాజపా)
✔ రైల్వే, సమాచార - ప్రసారాలు, ఐటీ, ఎలక్ట్రానిక్స్
21.జ్యోతిరాదిత్య సింధియా (భాజపా)
✔ కమ్యూనికేషన్స్, ఈశాన్య ప్రాంత అభివృద్ధి
22.భూపేంద్ర యాదవ్ (భాజపా)
✔ పర్యావరణ,అటవీ, వాతావరణ మార్పులు
23.గజేంద్రసింగ్ షెకావత్ (భాజపా)
✔ పర్యాటక, సాంస్కృతికశాఖ
24.అన్నపూర్ణాదేవి (కొత్త) (భాజపా)
✔ మహిళా, శిశు సంక్షేమాభివృద్ధి
25.కిరణ్ రిజిజు (భాజపా)
✔ పార్లమెంటరీ వ్యవహారాలు, మైనారిటీ వ్యవహారాలు
26.హర్దీప్ సింగ్ పూరి (భాజపా)
✔ పెట్రోలియం, సహజవాయువులు
27. మనసుఖ్ ఎల్. మాండవీయ (భాజపా)
✔ కార్మిక, ఉపాధి కల్పన, క్రీడలు - యువజన వ్యవహారాలు
28.గంగాపురం కిషన్ రెడ్డి (భాజపా)
✔ బొగ్గు, గనులు
29.చిరాగ్ పాస్వాన్ (కొత్త) (ఎలేపీ-పాస్వాన్)
✔ ఆహార శుద్ధి పరిశ్రమలు
30.సి.ఆర్.పాటిల్ (కొత్త) (భాజపా)
✔ జలశక్తి

**సహాయ మంత్రులు:**
**(స్వతంత్ర హోదా)**

31.రావ్ ఇంద్రజిత్ సింగ్ (భాజపా)
✔ గణాంకాలు,కార్యక్రమాల అమలు, సాంస్కృతిక
32.జితేంద్రసింగ్ (భాజపా)
✔ శాస్త్ర సాంకేతిక,, భౌగోళిక శాస్త్ర, ప్రధానమంత్రి కార్యాలయం, సిబ్బంది వ్యహారాలు, పించన్లు, అణు ఇందనం, అంతరిక్షం
33.అర్జున్ రామ్ మేఘ్ వాల్ (భాజపా)
✔ న్యాయం, పార్లమెంటరీ వ్యవహారాలు
34.ప్రతాప్ రావ్ గణపత్‌రావ్ జాదవ్ (కొత్త) (శివసేన)
✔ ఆయుష్, ఆరోగ్య - కుటుంబ సంక్షేమం
35.జయంత్ చౌదరి (కొత్త) (ఆర్ఎల్డీ)
✔ నైపుణ్యాభివృద్ధి, ఎంట్రపెన్యూర్, విద్య

**సహాయ మంత్రులకు కేటాయించిన శాఖలు :**

36.జితిన్ ప్రసాద (కొత్త) (భాజపా)
✔ వాణిజ్య, పరిశ్రమలు, ఐటీ, ఎలక్ట్రానిక్స్
37.శ్రీపాద్ యశో నాయక్ (భాజపా)
✔ విద్యుత్తు, కొత్త పునరుత్పాక ఇందనం
38.పంకజ్ చౌదరి (భాజపా)
✔ ఆర్థికం
39.క్రిషన్ పాల్ (భాజపా)
✔ సహకారం
40.రామ్ దాస్ అఠావలె (ఆర్పీఐ)
✔ సామాజిక న్యాయం, సాధికారత
41.రామ్ నాథ్ ఠాకూర్ (కొత్త) (జేడీయూ)
✔ వ్యవసాయ, రైతు సంక్షేమం
42.నిత్యానందరాయ్ (భాజపా)
✔ హోం
43.అనుప్రియ పటేల్ (అప్నాదళ్)
✔ ఆరోగ్య, కుటుంబ సంక్షేమం, ఎరువులు - రసాయనాలు
44.వి.సోమన్న (కొత్త) (భాజపా)
✔ జల్ శక్తి, రైల్వే
45.పెమ్మసాని చంద్రశేఖర్ (కొత్త) (తెదేపా)
✔ గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్స్
46.ఎస్.పి.సింగ్ బఘేల్ (భాజపా)
✔ మత్స్య, పశుసంవర్ధక, డెయిరీ, పంచాయతీ రాజ్
47.శోభా కరంద్లాజే (భాజపా)
✔ సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు, కార్మిక, ఉపాధి
48.కీర్తివర్ధన్ సింగ్ (కొత్త) (భాజపా)
✔ పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పులు, విదేశాంగ
49.బీఎల్ వర్మ (భాజపా)
✔ వినియోగదారుల వ్యవహారాలు, ఆహార - ప్రజా పంపిణీ, సామాజిక న్యాయం సాధికారత
50.శాంతనూ ఠాకూర్ (భాజపా)
✔ పోర్టులు, షిప్పింగ్, వాటర్‌వేస్
51.సురేష్ గోపి (కొత్త) (భాజపా)
✔ పెట్రోలియం,సహజ వాయువులు, పర్యాటకం
52.ఎల్.మురుగన్ (భాజపా)
✔ సమాచార - ప్రసారాలు, పార్లమెంటరీ వ్యవహారాలు
53.అజయ్ టమ్టా (భాజపా)
✔ రోడ్డు రవాణా, హైవేలు
54.బండి సంజయ్ కుమార్ (కొత్త) (భాజపా)
✔ హోం
55.కమలేష్ పాశ్వాన్ (కొత్త) (భాజపా)
✔ గ్రామీణాభివృద్ధి
56.భగీరథ్ చౌదరి (కొత్త) (భాజపా)
✔ వ్యవసాయ, రైతు సంక్షేమం
57. సతీశ్ చంద్రదూబే (కొత్త) (భాజపా)
✔ బొగ్గు, గనులు
58.సంజయ్ సేథ్ (కొత్త) (భాజపా)
✔ రక్షణ
59.రవ్‌నీత్ సింగ్ బిట్టూ (కొత్త) (భాజపా)
✔ ఆహార శుద్ధి పరిశ్రమ, రైల్వేలు
60.దుర్గాదాస్ ఉయికె (కొత్త) (భాజపా)
✔ గిరిజన వ్యవహారాలు
61.రక్షా నిఖిల్ ఖడ్సే (కొత్త) (భాజపా)
✔ యువజన వ్యవహారాలు - క్రీడలు
62. సుఖాంత మజుందార్ (కొత్త) (భాజపా)
✔ విద్య, ఈశాన్య ప్రాంత అభివృద్ధి
63.సావిత్రి ఠాకుర్ (కొత్త) (భాజపా)
✔ మహిళా, శిశు సంక్షేమాభివృద్ధి
64.టోకన్ సాహు (కొత్త) (భాజపా)
✔ గృహ నిర్మాణ, పట్టణ వ్యవహారాలు
65. రాజ్ భూషణ్ చౌదరి (కొత్త) (భాజపా)
✔ జల్ శక్తి
66.భూపతిరాజు శ్రీనివాస వర్మ (కొత్త) (భాజపా)
✔ భారీ పరిశ్రమలు, ఉక్కు
67.హర్ష్ మల్హోత్రా (కొత్త) (భాజపా)
✔ కార్పొరేట్ వ్యవహారాలు, రోడ్డు రవాణా - హైవేలు
68.నిముబెన్ జయంతిభాయ్ బాంభణియా (కొత్త) (భాజపా)
✔ వినియోగదారుల వ్యవహారాలు, ఆహార ప్రజా పంపిణీ
69.మురళీధర్ మొహోల్ (కొత్త) (భాజపా)
✔ సహకార, పౌర విమానయానం
70.జార్జ్ కురియన్ (కొత్త) (భాజపా)
✔ మైనారిటీ వ్యవహారాలు, మత్స్య - పశుసంవర్ధక - డెయిరీ
71. పబిత్ర మార్గరీటా (కొత్త) (భాజపా)
✔ విదేశీ వ్యవహారాలు,టెక్స్‌టైల్స్.

## మెగా డీఎస్సీ పై తొలి సంతకం హర్షణీయం




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** చంద్రబాబు ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం తన తొలి సంతకాన్ని మెగా డీఎస్సీపై చేయడాన్ని హర్షిస్తూ ఏపీ నిరుద్యోగ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ మర్రివేముల శ్రీనివాస్ చంద్రబాబుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం ఉదయం ద్వారకా నగర్ లో గల పౌర గ్రంధాలయం వద్ద ఏపీ నిరుద్యోగ పోరాట సమితి, టీఎన్ ఎస్ ఎఫ్ ల ఆధ్వర్యంలో చంద్రబాబు, పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. అనంతరం మర్రివేముల శ్రీనివాస్ మీడియాతో మాట్లాడుతూ డీఎస్సీ నోటిఫికేషన్ కోసం ఐదేళ్ళ నుంచి ఎదురు చూస్తున్నామని, ఎన్నికల స్టంట్‌లో భాగంగా గత వైసీపీ ప్రభుత్వం అరకొరగా 6 వేల పోస్టులు భర్తీకి జగన్ నోటిఫికేషన్ విడుదల చేశారని గుర్తు చేశారు. నిరుద్యోగుల ఆవేదనను అర్థం చేసుకున్న చంద్రబాబు అధికారంలోకి రాగానే భారీ డీఎస్సీని విడుదల చేయడానికి తొలి సంతకం చేయడం సంతోషకరమైన విషయమన్నారు. మంత్రి పవన్ కళ్యాణ్ ఎన్నికల ప్రచారంలో భాగంగా నిరుద్యోగులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నారని కొనియాడారు. ఐదేళ్ళ వైసీపీ పాలనలో సచివాలయాల ఉద్యోగాలు తప్పితే జగన్ ప్రభుత్వం చేసిందేమీ లేదని విమర్శించారు. కూటమి ప్రభుత్వంలో డీఎస్సీ ప్రకటించడంతో నిరుద్యోగులు సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన వీర మహిళ కె.రూప, టీఎన్ ఎస్ ఎఫ్ నాయకులు ప్రదీప్, నిరుద్యోగ పోరాట సమితి విశాఖ జిల్లా నాయకులు సేనాపతి సన్యాసినాయుడు, దన్నాన సత్యనారాయణ, వియ్యపు ఎర్రాజి, రుసుం మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

## ఇది కథ కాదు..!

ఎప్పటిలాగే ఆరోజు ఉదయం కూడా ఆ పెద్దాయన ఇంటికి పేపర్ వెయ్యడానికి వెళ్ళాను..తీరా చూస్తే గేటుకు కట్టి ఉండే డబ్బా కనిపించలేదు..నా డ్యూటీ

పేపర్ ఇచ్చానా లేదా అంతే కదాని అనుకుంటూ గేటులోకి విసిరేయబోయి ఒక్క క్షణం ఆలోచిం చాను..

పాపం పెద్దాయన..వంగి తీసుకోవడం కష్టం అవుతుంది కదా..తలుపు కొట్టి చేతికి ఇచ్చేస్తే ఆయనకి శ్రమ తప్పుతుంది..నేను కూడా ఆయన క్షేమ సమాచారాలు అడిగినట్టు అవుతుందని లోనికి వెళ్లి తలుపు తట్టాను.అవతల గొళ్ళెం తీస్తున్న శబ్దం.. హమ్మయ్య..పెద్దాయన బ్రతికే ఉన్నాడు లే..అని అనుకుంటుండగా తలుపులు తెరుచుకున్నాయి.

ఆయన పేరు సుబ్బారావు..

ఓ డెబ్బై యేళ్లు ఉంటాయి.

పెన్షన్ బానే వస్తుంది..

ప్రతి నెలా ఠంచనుగా

అయిదో తేదీ నాడే పేపర్ బిల్లు కట్టేస్తారు.ఆరోజున తప్పించి ఆయన్ని చూసేదే ఉండదు.డబ్బాలో పేపర్ పడేయడం..బిల్లు కోసం నెలకోసారి వెళ్ళడం..

ఇదే మా ఇద్దరి మధ్యా

నడిచే కథ..!

తలుపు తెరిచిన సుబ్బారావు కాస్త నీరసంగా కనిపించారు. కళ్ళు లోతుకు వెళ్లిపోయాయి.

నేను ఆయన్ని అడిగాను..

సార్ పేపర్ పడేసే బాక్స్ కనిపించడం లేదేంటి సార్ అని.. నేనే తీసేసాను..పెద్దాయన సమాధానం..ఇకపై రోజూ తలుపు కొట్టి పేపర్ చేతికి ఇచ్చి వెళ్ళు..ఆర్డర్ కాదది వేడుకోలు..

ఏమి సార్ అలా..

మీకు నాకూ ఇద్దరికీ శ్రమే కదా..అన్నానే గాని ఎందుకు అన్నానా అని పీకింది..

దానికి పెద్దాయన సమాధానం వింటే గుండె తరుక్కుపోయింది..

నాయనా..నువ్వు తలుపు తట్టే శబ్దం వినాలని ఉంది.

ఎప్పుడో కాని ఈ ఇంట్లో ఆ శబ్దం వినిపించదు. నువ్వు రోజూ ఉదయాన్నే తలుపు తట్టావనుకో.. వచ్చేది నువ్వే అని తెలుసు.. కానీ ఓ క్షణం..

మా అబ్బాయో.. అమ్మాయో..వాళ్ల పిల్లలోనని చిన్న ఆలోచన.. అదే బ్రతికిస్తుంది..

ఏదో ఒక రోజైనా నిజంగా అలా జరుగుతుందేమో..

ఒక్కడినే ఉంటున్నా...

నువ్వు వచ్చి తలుపు తట్టి నేను తీస్తే నేను బ్రతికి ఉన్నట్టు నీకే కాదు.. నాకూ తెలుస్తుంది..

మరో మాట..

ఇది మా అబ్బాయి నంబర్..

ఏదో ఒక రోజున

నువ్వు తలుపు తట్టేపాటికి

నేను ఉండను..ఆరోజు కూడా ఎంతో దూరంలో లేదు.నేను లేనన్న సంగతి ముందు తెలిసేది నీకే..

నువ్వు వెంటనే మా అబ్బాయికి నేను పోయానన్న సంగతి తెలియజేయి.నీకు కూడా తెలియని పరిస్థితే ఉంటే..

నా శవం కుళ్లిపోడమే..

అది నేను ఊహించలేను కూడా.. నా చావు కబురు తెలిశాక ఎటూ మావాళ్ళు వస్తారు.లేదంటే ఎవరికో బెత్తాయిస్తారు. ఏదీ ఆగదు.

కర్మకాండలు ఎలాగోలా జరుగుతాయి. పిల్లలు వస్తే అది అదృష్టం.. లేదన్నా గాని నా శవమైతే శ్మశానానికి చేరుతుంది కదా..!

ఇదీ పరిస్థితి.. అందరి ఇళ్ళలో కాకపోయినా కొన్ని కుటుంబాల్లో ఇలాగో..కాస్త అటూ ఇటుగానో జరుగుతున్నాయి.

తల్లిదండ్రులను వదిలి బిడ్డలు వెళ్లిపోవడం విదేశాల్లో జరుగుతుందని విని విడ్డూరం అనుకునే వాళ్ళం. ఇప్పుడు మన దేశంలో కూడా సాధారణం అయిపోయింది.ఎన్నో ఇళ్ళలో ఒంటరి తల్లిదండ్రులను చూస్తున్నాం.

భార్య పోయిన భర్తలు.. మగ తోడు లేని అమ్మలు..

ఏకాకి బ్రతుకులు..

నిజమే..కొందరు తల్లిదండ్రులు పిల్లలు తాముండే ఊరికో..దేశానికో వచ్చెయ్యమంటారు..వీళ్ళు వెళ్లరు.. కారణం.. ఆ ఊళ్ళో తెలిసిన మనుషులు ఉండరు.బయటికి వెళ్ళడానికి ఉండదు.

ఇక్కడిని మించి దుర్భరమైన ఒంటరితనం..అది చావు కంటే భయంకరమైన శాపం.

దీనికి పరిష్కారం ఏమిటి..

ఈ ప్రశ్నకు బదులేది..

డబ్బులు ఉంటున్నాయి.

కానీ పలకరించే మనిషి ఉండడం లేదు..

లంకంత కొంపల్లో లంకనాలు..

చుట్టూ లగ్జరీ వస్తువులు.. అవి మాట్లాడవు కదా..

పలకరించే మనిషి లేక వింత జబ్బులు వస్తున్నాయి.

ఆప్యాయంగా పిలిచే దిక్కు లేక.. ఒంటరితనాన్ని జయించే దారి దొరక్క.. బయటికి వెళ్ళాలన్నా తోడు ఉండక.. కడుపుకు ఇంత ముద్ద పెట్టే మనిషి కరవై.. బ్రతుకు బరువై.. ఒకనాటికి.. ఆగిపోదా కథ.. ముగిసిపోదా వ్యధ..

పోయాక కూడా ఒంటరితనమేనేమో..

ఆ నరక బాధ..

బ్రతికి ఉన్నప్పుడు

అనుభవించిన

నరకాన్ని మించింది

కాదు కదా..

అప్పుడు మనసుకీ..

శరీరానికి కూడా

తెలిసే బాధ..

ఇప్పుడు ఆ బాధ లేదు..

ఆశలు కూలిపోయినప్పుడు

అనుభవించిన బాధ..

ఒళ్లు కాలిపోతున్నప్పుడు

ఉండదు కదా..

దేహానికే దాహాలు..

మోహాలు..వ్యామోహాలు..

చచ్చాక నో ఫీలింగ్..

ఒకరకంగా మరణమే

మంచి వరమేమో..!?

## Hospitals in Visakhapatnam (Vizag)

**Hospital & Address with Phone Numbers**

**King George Hospital:**
Maharanipeta, Visakhapatnam – 530002, Tel: 0891-2564893

**Govt. Victoria Hospital:**
Chengalarao peta, Visakhapatnam. Tel: 0891-2562637

**Apollo Hospitals:**
Waltair Main Road Ram Nagar, Visakhapatnam – 530002. Tel: 0891 272 7272

**Abhaya Hospital:**
KGH Down, Visakhapatnam -2. Tel: 0891-2703444, 2703555

**A N Beach Hospital:**
#15-9-13/24, Krishna Nagar Maharanipeta, Visakhapatnam – 530002. Tel: 0891 326 8080, 0891 326 3339, 9849447777

**Anupama Surgical & Children Hospital:**
Dwaraka Nagar 3rd Lane, Visakhapatnam – 530016. Tel: 0891-666 2122, 274 8811, 9848193004

**Aditya Multicare Hospital:**
#18-1-33, Opp: KGH Gate, Maharanipeta, Visakhapatnam – 530002.
Tel: 0891-256 6664, 9542220555, 9949877717

**Apoorva Hospital:**
#50-17-62, Rajendra Nagar, Seethammapeta, Visakhapatnam.
Tel: 0891-2747436, 2701258

**Bharathi Hospital:**
#14-24-1, Maharanipeta, Visakhapatnam – 530002. Tel: 0891 252 6500, 7093772862

**CARE Hospitals:**
Ramnagar Main road, Visakhapatnam – 530002. Tel: 0891 304 1444

**Manipal Hospital Vishakhapatnam:**
#15-2-8 / A, Near Century Club Maharanipeta, Visakhapatnam – 530002.

**OMNI RK Super Specialty Hospital:**
Opp: Lions Club, Waltair Main Road, Ram Nagar, Visakhapatnam – 530002.
Tel: 0891 308 0300

**Padmasri Hospital:**
#49-48-16 / 5, NH- 5, Akkayyapalem, Visakhapatnam – 530016.
Tel: 0891 273 4747, 656 4747

**Seven Hills Hospital:**
Rockdale Layout, Waltair Main Road, Visakhapatnam – 530002.
Tel: 0891 667 7777, 9393110402

**Samudra Hospitals:**
Andhra Bank, KGH Down, Maharanipeta, Visakhapatnam – 530002.
Tel: 0891-253 3955, 9492533955, 9848133660

**Sraddha Hospital:**
#14-37-45, Near Collector Office Jn., Maharanipeta, Visakhapatnam – 530002.
Tel: 0891-279 7878, 271 6868

**Suraksha Health Park :**
#38-40-42 / 2, 104, Main Road, Marripalem, Visakhapatnam – 530018.
Tel: 0891 664 6666, 669 7777, 9295062622, 9295062636

**Vizag Hospital & Cancer Research Centre:**
MVP Sector- 7, P. No: 1, Visakhapatnam – 530017.
Tel: 0891 255 1811, 255 3212

**Kala Hospitals :**
Beside BVK Degree College Lane, Dwaraka Nagar, Visakhapatnam – 530016.
Tel: 0891 276 4748, 9849123546

**Kanaka Durga Nursing Home:**
#15-6-10A, Near Zillaparishaid, Visakhapatnam -2. Tel: 0891- 5567201, 2569865, 2566932

**Sagara Durga Hospital:**
#15-13-6, Krishna Nagar, Maharanipeta, Visakhapatnam – 530002.
Tel: 0891-252 6833

**Dr. Mangamma Hospital :**
#17-1-17, Opp: KGH Gate, Maharanipeta, Visakhapatnam – 530002.
Tel: 0891-272 0077, 0891-272 0088, 8019131694

**Indus Hospitals :**
KGH down, Maharanipeta, Visakhapatnam – 530002.
Tel: 0891 250 8881, 9848724365, 9948724365

**Mahatma Gandhi Cancer Hospital and Research :**
MVP Colony , Visakhapatnam – 530017.
Tel: 0891 287 8787

**Queens NRI Hospital :**
#50-53-14, Near Gurudwar Rd, Seethammadhara, Visakhapatnam – 530013.
Tel: 0891-282 7777

**Lazarus Hospitals :**
Waltair Main Rd, Opp: Vasan Eye Care, Ram Nagar, Visakhapatnam – 530002
Tel: 0891-2780780, 0891-278 4784

**Icon Krishi Hospitals:**
Near Bharat Heavy Plate & Vessels Ltd. Sheela Nagar, Visakhapatnam – 530012.
Tel: 8885542944, 8885542955, 8885542977

**MGR Hospitals:**
#8-4-32, Doctor's Colony Pedawaltair, Visakhapatnam – 530017.
Tel: 0891 275 5908, 9573247590

**R K Hospital:**
#26-16-7, Gajuwaka, Visakhapatnam – 530026. Tel: 9348423777

**Vivekananda Hospital:**
# 49-9-24 Akkayyapalem, Visakhapatnam – 530016. Tel: 0891 274 8353,
0891-275 0654

**Nikitha Hospital:**
Seethammadhara Junction, Visakhapatnam – 530013. Tel: 0891-250 1501,
271 9797, 271 9696

**Vaishnavi Hospital:**
2nd Lane, Collectorate, Maharanipeta, Visakhapatnam – 530002.
Tel: 0891 252 6896, 395 4185, 9848191332

**Lata Hospitals :**
Gajuwaka, Visakhapatnam – 530026.
Tel: 0891-251 1351

Subham Prema Hospital:
#9-1-227, Opp: Ramatalkies Cinema Hall Jn., Visakhapatnam – 530003.
Tel: 0891-666 6655

**Pallavi Hospital:**
Maharanipeta, Visakhapatnam. Tel: 0891-2567735, 2567736

## విశాఖ రెస్టారెంట్‌లు

1. ఏండీస్ ఫ్యామిలీ రెస్టారెంట్, బీచ్ రోడ్డు
9848113366, 8985113366
2. హోటల్ న్యూ అనుపమ గ్రాండ్, మిథిలాపురి కాలనీ
9701874255, 9491400500
3. రెడ్ స్పైస్.. ది ఫుడ్ హౌస్
9849700112
4. సన్‌రైజ్ రెస్టారెంట్, రుషికొండ
7674888978, 8374298989
5. అతిథి ఇన్, న్యూ రేసపువానిపాలెం
0891 2727567
6. బెస్ట్ వెస్టన్, గాజువాక
929500521
7. దసపల్లా ఎగ్జిక్యూటివ్ కోర్టు, వాల్తేరు మెయిన్ రోడ్డు
0891 2717300 - 305
8. అమరావతి హోటల్స్ & రిసార్ట్స్ డాబాగార్డెన్స్
98667 96491
9. ఫార్య్యూన్ ఇన్ శ్రీకన్య, ద్వారకానగర్
0891 6688444
10. శ్రీ సాయిరాం పార్లర్, ద్వారకానగర్
0891 9763173
11. వాసన్ పోలి, సర్క్యూట్ హౌస్ ఎదురుగా
88859 79799
12. హోటల్ ఆల్ఫా, జగదాంబ
0891 2761818
13. హోటల్ దసపల్లా, జగదాంబ జంక్షన్
0891 2564825
14. హోటల్ గ్రీన్ పార్కు, వాల్తేరు మెయిన్ రోడ్డు
0891 2564444
15. హోటల్ కృష్ణ టవర్స్, రైల్వే న్యూకాలనీ
93955 54158
16. హోటల్ మేఘాలయ, ఆశీలమెట్ట
0891 2755141
17. ఆరెంజ్ హోటల్, సరస్వతి పార్కు జంక్షన్
0891 2515151
18. క్వాలిటీ ఇన్ బెజ్ కృష్ణ, ద్వారకానగర్
0891 6662666
19. రాయల్ పోర్టు హోటల్, ఆశీలమెట్ట
0891 6622888
20. సరోవర్ హోటల్, ద్వారకానగర్
0891 2755995
21. హోటల్ బెజ్ కృష్ణ, ద్వారకానగర్
0891 6668666

# రాష్ట్రానికి బీపీసీఎల్ రిఫైనరీ ప్రాజెక్టు?




భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (బీపీసీఎల్) ఏర్పాటు చేయబోతున్న రిఫైనరీ ప్రాజెక్టును రాష్ట్రానికి సాధించేలా అధికారులు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా రూ.50వేల కోట్లను సంస్థ పెట్టుబడిగా పెట్టనుంది. దీనిద్వారా భారీ పెట్టుబడి.. వేల మందికి ఉపాధి లభించే అవకాశం ఉండటంతో రాష్ట్రప్రభుత్వం దీన్ని ప్రాధాన్యంగా తీసుకుంది. సంస్థ యాజమాన్యంతో అధికారులు సంప్రదింపులు జరుపుతున్నారు. రిఫైనరీ ఏర్పాటుకు రెండుచోట్ల స్థలాలను ఇవ్వడానికి సంసిద్ధత తెలిపారు. వాటిలో ఏదో ఒక ప్రాంతాన్ని ఎంపిక చేసుకోవాలని సంస్థ యాజమాన్యానికి ప్రతిపాదించారు. ఇదే ప్రాజెక్టును దక్కించుకోవడానికి ఉత్తర్‌ప్రదేశ్, గుజరాత్ కూడా పోటీ పడుతున్నాయి. ఇప్పటికే ముంబై, కొచ్చి, మధ్యప్రదేశ్‌లో రిఫైనరీలను సంస్థ నిర్వహిస్తోంది. కొత్తగా మరో రిఫైనరీ ఏర్పాటుకు అనువైన ప్రాంతాన్ని బీపీసీఎల్ పరిశీలిస్తోంది. రాష్ట్రానికి ఉన్న తీరప్రాంతం రిఫైనరీ ఏర్పాటుకు అనువైనదని, రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి ఉన్న అవకాశాలను ఉన్నతాధికారులు సంస్థ సీఈఓకు వివరించారు.


**ప్రోత్సాహకాల ప్రస్తావన**

రిఫైనరీ ద్వారా భారీ పెట్టుబడులు పెట్టినందుకు రాష్ట్ర ప్రభుత్వం అందించే ప్రోత్సాహకాలపై సంస్థ యాజమాన్యం ఆరా తీసినట్లు సమాచారం. మధ్యప్రదేశ్‌లో రిఫైనరీ ఏర్పాటు చేసినందుకు అక్కడి ప్రభుత్వం రూ.500 కోట్ల రుణం ఇవ్వడంతో పాటు.. 15 ఏళ్ల పాటు జీఎస్టీ మినహాయింపు ఇచ్చిందని సంస్థ యాజమాన్యం ప్రస్తావించినట్లు తెలిసింది. ఇదే తరహాలో ప్రోత్సాహకాలు ఇవ్వడానికి రాష్ట్రప్రభుత్వం అంగీకరిస్తే పెట్టుబడులు పెట్టడానికి బీపీసీఎల్ సంసిద్ధత తెలిపిందని ఒక అధికారి తెలిపారు. ఈ ప్రతిపాదనను సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి, అందుకు అనుగుణంగా నిర్ణయంతీసుకోవాలని అధికారులు భావిస్తున్నారు. ఈలోగా మరోసారి సంస్థ యాజమాన్యంతో సంప్రదింపులు జరిపి, ప్రాజెక్టు పొరుగు రాష్ట్రాలకు వెళ్లకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకుంటున్నారు.

**కేంద్రానికి లేఖ రాయనున్న అధికారులు**

రాష్ట్రానికి పెట్రోకెమికల్ కాంప్లెక్స్, రిఫైనరీ ప్రాజెక్టును కేటాయిస్తామని విభజన సమయంలో అప్పటి కేంద్రప్రభుత్వం పేర్కొంది. విభజన చట్టంలోనూ ప్రస్తావించింది. ఇదే విషయాన్ని ప్రస్తావిస్తూ కేంద్రానికి లేఖ రాయాలని అధికారులు నిర్ణయించారు. బీపీసీఎల్ ప్రాజెక్టును కేటాయించేలా సహకరించాలని కేంద్రాన్ని కోరనున్నట్లు ఒక అధికారి తెలిపారు. కేంద్రం సానుకూలంగా స్పందిస్తే రాష్ట్రానికి భారీ పెట్టుబడులు వచ్చే అవకాశం ఉంది.

# రాష్ట్రాభివృద్ధిలో భాగస్వాములు కావాలి



నక్కపల్లి, : మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడుని మంత్రి వంగలపూడి అనిత విజయవాడలో మర్యాదపూర్వకంగా కలిశారు. పదవి చేపట్టిన తర్వాత ఆమె అయ్యన్న వద్దకు వెళ్లి సత్కరించి ఆశీర్వాదం పొందారు. రాష్ట్రాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని ఆయన ఆకాంక్షించినట్లు అనిత వెల్లడించారు. అనిత కుమారుడు నిఖిల్, తెదేపా జిల్లా కార్యదర్శి లాలం కాశీనాయుడు పాల్గొన్నారు.

కనకదుర్గను దర్శించుకున్న అనిత: బెజవాడ కనకదుర్గమ్మను మంత్రి అనిత దర్శించుకున్నారు. ఆలయానికి కుటుంబ సభ్యులతో కలిసి వెళ్లిన ఆమెకు అధికారులు, అర్చకులు ఆలయ సంప్రదాయ ప్రకారం స్వాగతం పలికారు. దర్శనానంతరం పండిత ఆశీర్వచనం, తీర్థప్రసాదాలు, అమ్మవారి చిత్రపటాన్ని అందించారు.

అనకాపల్లి, : రాష్ట్ర మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేసిన అనిత, అచ్చెన్నాయుడులను మాజీ ఎమ్మెల్యే పీలా గోవిందసత్యనారాయణ గురువారం విజయవాడలో మర్యాదపూర్వకంగా కలిశారు. వారికి పుష్పగుచ్ఛాలు ఇచ్చి అభినందించారు. రాష్ట్రాభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు. బీసీ సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ మళ్ల సురేంద్ర, తెదేపా నాయకులు రామారావు, దాడి బుజ్జి, యల్లపు శ్రీనివాసరావు, వేగి కృష్ణ పాల్గొన్నారు.

# చేపల వేటకు సిద్ధం



**అచ్యుతాపురం, నక్కపల్లి:** ప్రాణాలే పెట్టుబడిగా.. కడలి కెరటాలే కడుపు నింపే కాలచక్రాలుగా.. మర పడవలే నేస్తాలుగా నిత్యం పోరాటం చేసే మత్స్యకారులు బతుకు నావను నడపడానికి సమయం వచ్చింది. రెండు నెలలుగా దూరమైన చేపల వేటకు వేళైంది. కడలి కరుణతో.. మొండి ధైర్యాన్ని మూటకట్టుకుని ముందుకెళ్లేందుకు సిద్ధమవుతున్నారు.

చేపల వేటను నమ్ముకొని కుటుంబాలను పోషించే ప్రతి మత్స్యకార కుటుంబానికి నిషేధ సమయం ఆందోళనకు గురిచేస్తోంది. రెండు నెలలపాటు వేటకు వెళ్లక కుటుంబ గడవక వీరేపడే ఇబ్బందులు అన్నీఇన్నీకావు. జిల్లాలో 9 మండలాల పరిధిలో సువిశాలమైన తీర ప్రాంతం ఉంది. తీరం అందరికీ ఆనందాన్ని, మనసుకు హాయిని అందిస్తే ఉమ్మడి విశాఖలోని 32 మత్స్యకార గ్రామాల ప్రజలకు ఇది జీవనాన్ని అందిస్తోంది. గంగమ్మ తల్లిని నమ్ముకొని తీరాన్ని ఆనుకొని 92 వేలమంది మత్స్యకారులు జీవిస్తున్నారు. ప్రతి రోజు 18 వేల మంది మత్స్యకారులు చేపల వేట సాగిస్తుంటారు. ఏటా ఏప్రిల్ 15 నుంచి జూన్ 15 వరకు చేపల గుడ్లు పెట్టే సమయం కావడంతో వేటపై నిషేధం విధిస్తారు. ఈ సమయంలో మత్స్యకారులు వేటకు వెళ్లకుండా అధికారులు గట్టి బందోబస్తు నిర్వహిస్తారు. ఈ విధంగా జిల్లాలో 2550 బోట్లలో మత్స్యకారులు సముద్రానికి దూరమవుతారు.

**అర్హుల జాబితాలు కుదించి..**

గంగమ్మతల్లినే నమ్ముకున్న మత్స్యకారులను ఈ ఏడాది జగన్ ప్రభుత్వం గంగలో ముంచింది. రెండు నెలలపాటు ప్రతి ఏడాది నిషేధ సమయం ఉంటుందని, ఆ సయమంలో వీరిని ఆదుకోవాలని ముందస్తు సమాచారం ఉన్నా ఒక్కరికీ మత్స్యకార భరోసా సాయం ఇవ్వలేదు. ఏప్రిల్ 15 నుంచి జూన్ 14 అర్ధరాత్రి వరకు 60 రోజుల పాటు చేపల వేటను ప్రభుత్వం నిషేధించడంతో పూడిమడకలో మత్స్యకారులు ఈ ఏడాది నానా ఇబ్బందులు పడ్డారు. వైకాపా ప్రభుత్వం ప్రకటించిన మత్స్యకార భరోసాలోనూ కొర్రీలు వేసి అర్హుల జాబితాలను కుదించింది. డీజిల్ రాయితీ వాడని మత్స్యకారుల వివరాలను భరోసా సాయం నుంచి తప్పించింది. రిజిస్ట్రేషన్ లేదని, రంగులు వేయలేదని ఇలా నచ్చిన సాకులు చూపించి అమాయకులకు అన్యాయం చేసింది. అర్హులంటూ నాలుగేళ్లు అందించిన భరోసా ఈ ఏడాది మాత్రం నిలుపుదల చేసి మొండి చెయ్యి చూపించారని పూడిమడకకు చెందిన మత్స్యకారులు వాపోతున్నారు

**సామగ్రి ఇవ్వనే లేదు**

తెదేపా ప్రభుత్వ హయాంలో మత్స్యకారులకు ఆర్థిక భరోసాతోపాటు తుపాన్ల సమయంలో నిత్యావసర సరకులు అందించి ఆదుకునేది. రాష్ట్రంలో గత ఐదేళ్ల వైకాపా ప్రభుత్వం మత్స్యకార భరోసా సాయం తప్ప ఎటువంటి సాయం ఇవ్వకుండా మొండిచెయ్యి చూపింది. వలలు, తాళ్లు, ద్విచక్ర వాహనాలు, ఆటోలు, ఇంజిన్లు, పడవులు, ఐస్ బాక్స్‌లు ఇవ్వకపోవడంతో ఇబ్బందులు పడ్డారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో మళ్లీ వేట అనుబంధంగా సాయం అందుతుందని ఆనందం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రంలో కొత్తపాలన, సముద్రంలో చేపల వేట ఒకేసారి ప్రారంభమవుతోందని ఆనందంగా చెబుతున్నారు.

**జిల్లాలో 11,500 మందికి భరోసా**

జిల్లాలో 80 వేల మంది వరకు మత్స్యకారులు సముద్రాన్నే నమ్ముకొని జీవిస్తున్నారు. గత ఏడాది మత్స్యకార భరోసా కింద 10 వేల మందికి సాయం అందించాం. ఎన్నికల కోడ్ వల్ల ఇప్పటివరకు సాయం ఇవ్వలేకపోయాం. భరోసా సాయానికి జిల్లా వ్యాప్తంగా 11,500 మందిని గుర్తించాం. వీరికి నూతన ప్రభుత్వం భరోసా సాయం అందిస్తుంది. అర్హులందరికీ సాయం చేయడానికి చర్యలు తీసుకుంటాం.

## 17నుండి శ్రీ సాగర్ దుర్గమ్మ అమ్మవారి మహోత్సవం

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** జీవీఎంసీ 29వార్డులో గల బీచ్ రోడ్డు వెంకటేశ్వర నగర్ కొలువుదీరిన శ్రీ శ్రీ శ్రీ సాగర్ దుర్గమ్మ అమ్మవారి వార్షిక పండుగ మహోత్సవానికి వాసుపల్లి గణేష్ కుమార్ రావాలని కమిటీ సభ్యులు కోరుతూ ఆహ్వాన పత్రిక అందజేశారు. శుక్రవారము ఆశీలమెట్ట పార్టీ కార్యాలయంలో 29వార్డు వైసిపి అధ్యక్షుడు పీతలవాసు ఆధ్వర్యంలో ఉత్సవ కమిటీ వాసుపల్లి ను కలిసి గౌరవప్రదంగా సత్కరించి ముఖ్య అతిథిగా రావాలని కోరారు. ఈ నెల 17 18 19 తేదీల్లో మూడు రోజులపాటు జాతర అంగరంగ వైభవంగా జరగనున్నట్లు ఈ సందర్భంగా



వెల్లడించారు. కార్యక్రమంలో శ్రీ శ్రీ శ్రీ సాగర్ దుర్గమ్మ వారి ఆలయ సేవా సంక్షేమ సంఘం ప్రతినిధులు బీచ్ రమణ,. రాజా ( భవాని), చిడం రాము(బీచ్) మజ్జి శ్రీను, మరియు ఉత్సవ కమిటీ సభ్యులుపాల్గొన్నారు.

# మంత్రి వర్గంలో స్థానం కల్పించాలి




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం కొలువుదీరిన వేళ అన్ని సామజిక వర్గాలకున్యాయంచేసినముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్ర వ్యాప్తంగా 14 లక్షల మంది ఉన్న కళింగ సామాజిక వర్గానికి మంత్రి పదవి కేటాయించకపోవడం బాధాకరం అని కళింగ సంక్షేమ సమితి అద్యక్షుడు కే.వీ.రమణ ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ తరుణంలో తమ సామాజిక వర్గమైన కళింగులకు తగిన ప్రాధాన్యత కల్పించి మంత్రివర్గంలో స్థానం కల్పించాలని కోరారు. ఈ మేరకు సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం డాబాగార్డెన్స్ విజేఎఫ్ ప్రెస్ క్లబ్ లో మీడియా సమావేశం జరిగింది. ఆయన మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినందున చంద్ర బాబు నాయుడు, పవన్ కళ్యాణ్, పురంధేశ్వరి కి శుభాకాంక్షలు తెలిపారు. శ్రీకాకుళం ఏడు అసెంబ్లీ, ఒక పార్లమెంట్ స్థానంలో నిర్ణయాత్మక శక్తిగా వున్నాం. విశాఖ లో లక్ష ఓట్లు, విజయ నగరంలో 15 వేలు ఓట్లు వున్నాయి. నెల్లూరులో ఇద్దరు కళింగ నేతల సహకారంతో సోమి రెడ్డి చంద్ర మోహన్ రెడ్డి విజయానికి కృషి చేసారు. శ్రీకాకుళం లో ఇద్దరు ఎమ్మెల్యేలు, బెందాళం అశోక్, కూన రవి కుమార్, గెలిచారు. చంద్ర బాబు నాయుడు స్పందించి వీరికి మంత్రి వర్గంలో సముచిత స్థానం కల్పించాలి అని కోరారు.

పొందూరు సూర్య నారాయణ మాట్లాడుతూ, కూటమి నాయకులకు అభినందనలు తెలిపారు. 1953 నుంచి కళింగ సమితి గుర్తింపు కలిగి వుంది. 14 లక్షల జనాభా వుంది. లోకేష్ పాద యాత్ర లో తమకు ప్రాధాన్యత ఇస్తామని హామి ఇచ్చారు అని గుర్తు చేశారు.

డాక్టర్ వెంకట్ మాట్లాడుతూ, శ్రీకాకుళం కళింగ సీమ గా పేరు గాంచింది. న్యాయ వాదీ నరసింహా స్వామి మాట్లాడుతూ, ఉత్తరాంధ్రలో కలింగులు ఎంతో సేవలు అందించారు అని తెలిపారు.

మీడియా సమావేశంలో కళింగ సంక్షేమ సమితి నాయకులు ఎం వీ రమణ, వెంకట్, సూర్యనారాయణ పాల్గొన్నారు.

# త్వరలో మేయర్‌ను కూడా దించేస్తాం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** మాట తప్పని మడమ తిప్పని సిఎం చంద్రబాబు అని తెలుగుదేశం పార్టీ దక్షిణ నియోజకవర్గ ఇన్చార్జి సీతంరాజు సుధాకర్ అన్నారు. శుక్రవారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను సీఎం కుర్చీ లో కూర్చున్న వెంటనే కీలక మైన పథకాలు పై సంతకాలు పెట్టి మాట తప్పను మడమ తిప్పను అని చంద్రబాబు రుజువు చేశారని అన్నారు. తిరుపతి లో అన్న ప్రసాదం చాలా పవిత్రమైనది. అటువంటి అన్న ప్రసాదం కూడా నాణ్యత లేకుండా చేసిన ఘనుడు జగన్ రెడ్డి అని అన్నారు. అతి తొందర లోనే మేయర్ ను దించుతాం.అత్యంత అవినీతి పరులు గా వ్యవహరించారు. కొన్ని సాంకేతిక మార్పులు చేసాకా మేయర్ మార్పులు జరుగుతాయని చెప్పారు. గోపీనాథ్ రెడ్డి అనే వ్యక్తి వేలాది కోట్ల రూపాయిలు విశాఖ లో దోచు కున్నాడు. జగన్ ఏం ఎల్ సి లను హిప్నాటిజం చేస్తున్నారు. చంద్రబాబు ది ప్రజాస్వామ్య పాలన, జగన్ రెడ్డి లాగా కక్ష పూరిత పాలన ఉండదు అని పేర్కొన్నారు.జగన్ ఐదు ఏళ్లలో ఆర్థిక పరిస్థితి చిన్నాభిన్నం చేసేసాడు వచ్చే ప్రభుత్వంకు ఆర్థిక ఇబ్బందులు కలిగించేలా జగన్ చర్యలు ఉన్నాయి అని అన్నారు నిన్న ఐదు పథకాలకు చంద్రబాబు సంతకం చేయడం ప్రజలకు మేలు చేయడమే రాగానే సుపరిపాలన మొదలయ్యిందనేది సంకేతాలు దేవుణ్ణి క్విడ్ ప్రోకో కు ధర్మారెడ్డి, అనిల్ కుమార్ సింఘాల్ లు పాల్పడ్డారు జగన్ తొత్తులైన ఈ ఇద్దరిపైనా చర్యలు తప్పవు.

టైకూన్ దగ్గర రోడ్డు డివైడర్ తొలగించి ప్రజలకు విముక్తి కలిగించాం దసపల్లా భూ అప్పగింత పైనా ప్రభుత్వ చర్యలు ఉంటాయి.

వైసీపీ నేతల కబంధ హస్తాల్లో చిక్కుకున్న హాయగ్రీవ, ఎన్ సి సి భూములు స్వాధీనం చేసుకుంటాం

విశాఖను పట్టి పీడించిన అవినీతి చీడ పురుగుల భారతం పడతాం.

జగన్‌కు దింపుడు కళ్లెం ఆశలు మొదలెట్టాడు అని అన్నారు. ఈ కార్య క్రమంలో కార్పొరేటర్లు జిల్లా నాయ కులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

లీగల్ సెల్ అధ్యక్షుడు దత్తి రాజశేఖర్ ఆధ్వర్యంలో టిడిపి లీగల్ సెల్ సభ్యులు కేక్ కట్ చేసి ఆనందం వ్యక్తం చేశారు.

# చోడవరంలో ఈనెల 16న సరస్వతి పూజలు



**చోడవరం, (విశాఖ సమాచారమ్):** చోడవరం వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో ఈనెల 16న వాసవి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో సరస్వతి పూజలు (వాగ్దేవి పూజ) నిర్వహించినట్టు యూత్ క్లబ్ అధ్యక్షుడు పూసర్ల కిరణ్ శుక్రవారం తెలిపారు. ఈ కార్యక్రమానికి ఒకటి నుంచి 10 తరగతివరకు చదువుతున్న విద్యార్థులు హాజరై సరస్వతి మాత ఆశీస్సులు పొందాలనికోరారు. హాజరైన వారికి అమ్మవారి రక్ష తోపాటు విద్యాసామాగ్రి అందించబడునని కాబట్టి విద్యార్థులు సద్వినియోగ పర్చుకోవాలన్నారు.




# రైతులు లాభదాయక విధానాలు అనుసరించాలి



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** రైతులు లాభదాయక విధానాలు అనుసరించాలని అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ జి వెంకట రావు అన్నారు. మండల న్యాయ సేవా కమిటి ఆధ్వర్యంలో డోకిశీల గ్రామంలో రైతు న్యాయ అవగాహన సదస్సు శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమంలో అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ మాట్లాడుతూ రైతులు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, రైతు సంబంధిత చట్టాలపై అవగాహన పొందాలన్నారు. విత్తనాలు, ఎరువులు కొనుగోలు సమయంలో నాణ్యత చూడాలని, సంబంధిత బిల్లులు జాగ్రత్త పరచాలని ఆయన సూచించారు. మోసాలకు గురి అయినప్పుడు చట్టాలకు అనుగుణంగా నష్టపరిహారం పొందవచ్చని చెప్పారు. రోజువారీ జీవనంలో ఎదురయ్యే అనేక సమస్యలకు చట్టపరంగా న్యాయం పొందవచ్చని ఆయన అన్నారు. మండల న్యాయ సేవా కమిటి న్యాయ సహాయం ఉచితంగా అందిస్తుందని ఆయన చెప్పారు. దీనిని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా పలువురు రైతులకు సత్కరించారు. ఈ కార్యక్రమంలో లోక్ అదాలత్ కమిటి సభ్యులు టి జోగారావు, ఐటిడిఏ పిఏఓ జి శ్రీనివాస రావు, వ్యవసాయ అధికారి ఏం అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 18వ తేదీన శ్రీ మోదకొండ అమ్మవారి ఉత్సవాలు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** సమిష్టి కృషితో మోదకొండమ్మ జాతరను విజయవంతం చేయాలని అధికారులను శాననసభ్యులు బండారు సత్యనారాయణ మూర్తి ఆదేశించారు. ఈ నెల 18న జరగబోయే ఉత్తరాంధ్ర ఇలవేల్పు మాడుగుల మోదకొండమ్మ అమ్మవారి జాతర విజయవంతం చేయడానికి అన్ని శాఖల అధికారులు సమన్వయం చేసుకుంటూ, జాతరను విజయవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. మోదమాంబ తులసీ కళ్యాణ మండపంలో జిల్లా, మండల స్థాయి అధికారులతో సమీక్షను ఆలయ కమిటీ చ్కెర్మన్ పుప్పాల అప్పలరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు మాట్లాడుతూ జాతరకు సుమారు లక్ష మంది ప్రజలు వచ్చే అవకాశం ఉందని, అందుకు అనుగుణంగా త్రాగునీరు, మూడు రోజుల ముందు నుండే అందుబాటు లోకి తీసుకు రావాలని, విద్యుత్ సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని, పారిశుద్ధ్యం ఎప్పటికప్పుడు మెరుగుపర్చాలని, జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పోలీసులు పటిష్ట భద్రత ఏర్పాటు చేయాలని , వైద్య శాఖ ద్వారా జాతరలో వైద్య శిభిరాలు ఏర్పాటు చేసి, అంబులెన్సును అందుబాటులో ఉంచాలని అన్నారు. అలాగే పట్టణంలో పోలీస్ గ్రౌండ్స్, మోదకొండమ్మ గుడి రోడ్డు, వెంకటేశ్వర స్వామి గుడి రోడ్డులో జంగిల్స్ క్లియరెన్స్ చేయాలని ఎన్‌ఆర్‌ఈజిఎస్ అధికారులను ఆదేశించారు. పారిశుద్ధ్యాన్ని మెరుగుపర్చేందుకు చోడవరం, యలమంచిలి, పాయకరావుపేట నుంచి పారిశుద్ధ్య కార్మికులను మాడుగులలో విధులు చేపట్టే విధంగా చర్యలు తీసుకుంటున్నామని జిల్లా పంచాయతీ అధికారిణి అర్.శిరీషా రాణి, ఎమ్మెల్యేకు వివరించారు. అలాగే జాతరలో 200 మంది పోలీసులతో బందోబస్తు నిర్వహిస్తున్నామని సిఐ బి.సిహెచ్. స్వామి నాయుడు, ఎస్సై పి.దామోదర నాయుడు తెలిపారు. పట్టణంలో త్రాగు నీటి ఎద్దడి తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సి.హెచ్.వి. నర్సింహారావు తెలిపారు. అలాగే విశాఖ డెయిరీ నుండి రెండు ట్యాంకర్ల ద్వారా కూలింగ్ వాటర్ సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకుంటామని శాసన సభ్యులు తెలిపారు. జాతరకు ఆర్టీసీ బస్సులు తగినన్ని ఏర్పాటు చేస్తామని ఆర్టీసీ అధికారులు తెలిపారు. అగ్నిమాపక అధికారులు కూడా సిద్ధంగా ఉండాలని ఎమ్మెల్యే ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు, పైలా ప్రసాదరావు, డిఎమ్అండ్‌హెచ్‌వో డాక్టర్ ఎమ్.ఎస్.వి.కె. బాలాజీ, రెవిన్యూ అధికారులు, ఆలయ కమిటీ సభ్యులు , సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ఆహ్వానం

**ఆచార్య చందు సుబ్బారావు సాహితీ సాంస్కృతిక సంస్థ**

**మహాకవి శ్రీశ్రీ వర్ధంతి సందర్భంగా సాహిత్య సభ**

**ఆధునిక సాహిత్య వైతాళికుడు శ్రీశ్రీ**

**తేది : 15-06-2024 శనివారం, సమయం : ఉ॥ 10 గం॥లకు**
**వేదిక : విశాఖ పౌరగ్రంథాలయం, హాలు 2, ద్వారకానగర్, విశాఖపట్నం.**

సభాధ్యక్షులు : **ప్రొఫెసర్ కె.ఎస్.చలం,** పూర్వ యు.పి.ఎస్.సి. సభ్యులు, ట్రస్ట్ చైర్మన్

ముఖ్యఅతిథి : **ఆచార్య చందు సుబ్బారావు,** ప్రముఖ సాహితీ విమర్శకులు

శ్రీశ్రీ స్మారకోపన్యాసం : **శ్రీ గరిమెళ్ళ నాగేశ్వరరావు,** ప్రముఖ కవి విశ్లేషకులు, రాష్ట్రపతి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత

శ్రీశ్రీ చలోక్తులు : **శ్రీ మేడా మస్తాన్ రెడ్డి,** ప్రముఖ కథకులు

అనంతరం :

**శ్రీ గరిమెళ్ళ నాగేశ్వరరావుగార్కి చందు ట్రస్ట్ ప్రోత్సాహక పురస్కార ప్రధానం**

అందరూ ఆహ్వానితులే

ఈ కార్యక్రమానికి కవులు – కళాకారులు – శ్రీశ్రీ అభిమానులు అందరూ వచ్చి సభను జయప్రదం చేయవలసిందిగా కోరుతూ

**ప్రొఫెసర్ కె.ఎస్. చలం** ట్రస్ట్ చైర్మన్

**ఉప్పల అప్పలరాజు** కార్యదర్శి

ACHARYA CHANDU SUBBA RAO
LITERARY AND CULTURAL TRUST
Regd. No. 274/2016, Visakhapatnam

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839, 9160190123
Hyderabad (Sai Ganesh) : Cell : 9030841841, Kakinada (K.B. Ramarao): Cell: 9949413661, Parawada (satyanarayana): Cell: 77804 33919, Srikakulam : Cell: 70321 98574, Bheemili (D.V.Chalapathi Rao) : Cell: 9849603258, Office (Raghunath) : 7013785256. Arilova (D.Venkatesh) : 73825 85777. Maddilapalem (G.Raamakrishna) : 99084 24231, Yelamanchili (P.S.N. Murthy) : 83095 38789 Anakapalli (M.Krishna Rao) : 63023 75539
Paderu (P.ravi kumar) : 94908 12271 Parvathipuram (S.S.Naidu) : 94900 27519 Chintapalli (Srinivas) : 94923 40861 Chodavaram (BVR Murthy) : 81431 22188

గమనిక : ఇక్కడ ఇవ్వబడిన పేర్లు కలిగిన వారు మాత్రమే విశాఖ సమాచారమ్ దినపత్రికకు విలేఖరులుగా గుర్తించవలెను. ఇక్కడ పేరు లేకుండా ఎవరైనా విశాఖ సమాచారమ్ ప్రతినిధిగా చెబితే నమ్మవద్దు.